


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 28-08-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 303 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కేంద్ర ప్రభుత్వ ఆలోచనకు అభినందనలు

### పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి



అమరావతి : రాష్ట్రం, జిల్లా వస్తువుల ప్రత్యేకతను చాటేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సరికొత్త ఆలోచనకు పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన ఆచరణలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గురువారం వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ అంశంపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని రాష్ట్రాల పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ.. " భౌగోళిక గుర్తింపు ఉన్న ప్రత్యేక వస్తువుల ఎగుమతులు ఏపీలోనే ఎక్కువ. ఏపీలోని అన్ని జిల్లాల్లో ఆర్థిక ప్రగతిని నిర్దేశించే ఉత్పత్తులు అనేకం ఉన్నాయి. ప్రతి జిల్లాలో ప్రత్యేకతను చాటే చేనేత కళా నైపుణ్యం, హస్తకళలు, వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణ ప్రత్యేక కళోత్పత్తులకు ఏపీ నిలయం. గ్రామీణ యువతకు ఉద్యోగాలు, గ్రామీణులను పారిశ్రామికవేత్తలుగా మలచగల సామర్థ్యం ఉన్న వస్తువులకు కొదవ లేదు. నైపుణ్యం, శిక్షణ, మార్కెటింగ్, ఉత్పత్తిలో నాణ్యత, క్యాపిటల్ ఇన్ఫ్యూజన్, ఎగుమతులపై దృష్టి సారించాలి. ఉత్పత్తులను తయారు చేసే కళాకారులను గుర్తించి, అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాల"న్నారు.

### అమరావతి రైతులకు రూ.158

## కోట్లు విడుదల

### అమరావతి రైతుల వార్షిక కౌలు, పెన్షన్ విడుదల

### సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: అమరావతి ప్రాంత రైతులకు వార్షిక కౌలు, రెండు నెలల పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. వార్షిక కౌలు కింద రూ.158 కోట్లతో పాటు రెండు తరువాయి 2లో..

### జీఎస్టీ ఆదాయం లోటు..

## రాష్ట్రాలకు 2 ఆప్షన్లు!



దిల్లీ: జీఎస్టీ వసూళ్లపై కరోనా తీవ్ర ప్రభావం చూపిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీ చట్టం ప్రకారం రాష్ట్రాలకు పరిహారం ఇవ్వాల్సి ఉండగా.. 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.2.35లక్షల కోట్ల మేర లోటు ఏర్పడిందన్నారు. కరోనాతో నెలకొన్న పరిస్థితులతో తీవ్రమైన ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్న రాష్ట్రాలు జీఎస్టీ పరిహారం చెల్లించాలంటూ కేంద్రంపై ఒత్తిడి పెంచిన వేళ గురువారం తరువాయి 2లో..

### ఏపీ ప్రభుత్వ సలహాదారుగా

## అంబటి కృష్ణారెడ్డి

అమరావతి : ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా అంబటి కృష్ణారెడ్డిను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. రెండేళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. కేబినెట్ ర్యాంక్ హోదాలో నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వ్యవసాయ సంబంధిత అంశాలపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

### కరోనా టెస్ట్‌ల ధరలను కుదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి: ప్రైవేట్ ల్యాబ్స్ లో కరోనా టెస్ట్ ధరలను కుదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ప్రభుత్వం పంపిన శాంపిల్స్ టెస్ట్ కు 2400 రూపాయలు ఉన్న ధరను 1600 రూపాయలకు కుదిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రైవేట్‌గా ల్యాబ్స్ లో టెస్ట్ కోసం గతంలో నిర్దేశించిన 2900 రూపాయల ధరను 1900 కుదిస్తూ ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. టెస్ట్ కిట్లు పెద్ద ఎత్తున అందుబాటులోకి రావటంతో కిట్లు ధర తగ్గిందని ప్రభుత్వం వెల్లడించింది. తగ్గిన ధరల ద్వారా వచ్చే ప్రయోజనాలను ప్రజలకు అందించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సర్కార్ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## 1న 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ' ప్రారంభం

### సెప్టెంబర్ నుంచి ఇంటికే రేషన్..

### మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాధ


అమరావతి: సెప్టెంబర్ 1న 'వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని' ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాధ తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రూ.1,863 కోట్లతో 30లక్షల మందికి పౌష్టికాహారం అందిస్తామని వెల్లడిం చారు. సెప్టెంబర్ నుంచి రేషన్‌ను ఇంటికే పంపిణీ చేస్తామని తెలిపారు. 50 శాతం మంది మహిళల్లో రక్త హీనత ఉందని.. గర్భిణీలు, మహిళలు, పిల్లల్లో రక్తహీనత నివారించేందుకే ఈ పథకాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టబోతున్నామని.. 55 వేల అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్ల తరహాలో విద్య అందిస్తామని అనురాధ పేర్కొన్నారు.

## రాజధానిపై వచ్చేనెల 21వరకు స్టేటస్ కో

అమరావతి: రాజధాని అంశాలకు సంబం ధించి దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. వచ్చే నెల 21 నుంచి రోజు వారీ విచారణపై న్యాయవాదులతో ధర్మాసనం చర్చించింది. భౌతిక దూరం పాటిస్తే హైకోర్టులోనే విచారణ జరిపేందుకు సిద్ధమని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. రాజధాని, సీఆర్డీఏ చట్టం రద్దుపై గతంలో హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఉత్తర్వులు ఇవాళ్టితో ముగిశాయి. దీంతో సెప్టెంబరు 21 వరకు స్టేటస్ కో అమలు గడువును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాజధాని బిల్లులు అమలు చేయకుండా స్టేటస్ కో కొనసాగుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. కౌంటరు దాఖలుకు ప్రభుత్వానికి సెప్టెంబరు 11వరకు గడువు ఇచ్చింది. అభ్యంతరాలు చెప్పేందుకు పిటిషనర్లకు సెప్టెంబరు 17 వరకు గడువు ఇస్తున్నట్టు ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణ సెప్టెంబరు 21కి వాయిదా వేసింది.

### కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు...

విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నితీశ్ గుప్తా కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. విశాఖలోని కాపులుప్పాడలో తరువాయి 2లో..



# జర్నలిస్టులకు ఇన్సూరెన్సు సదుపాయం కల్పించాల్సిందే

## - కోవిడ్ బారిన పడిన జర్నలిస్టుల ఆర్థిక చేయూత



విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్తంగా కరోనా బారిన పడిన జర్నలిస్టులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. గురువారం అక్కయ్యపాలెంలో కోవిడ్ బారిన పడిన పలు జర్నలిస్టులు, కొందరు వీడియోగ్రాఫర్లు, మరికొందరు టెక్నీషియన్లకు శ్రీనుబాబు తన సొంతనిధులతో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ ప్రారంభమయినప్పటి నుంచి సుమారు 700 మందికి దశలవారీగా నిత్యావసర వస్తువులు, భద్రతా సామాగ్రి అందజేయడం జరిగిందన్నారు. ఇక ఆర్థిక చేయూత క్రింద ఇప్పటి వరకు 2.20 లక్షలు తన సొంతనిధులు అందజేశానన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులను కూడా ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా గుర్తించాలని వారికి 50 లక్షలు ఇన్సూరెన్సు సదుపాయం కల్పించాలని కోరారు. తెలంగాణ తరహాలో కోవిడ్ బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థికంగా చేయూతనందించాలని కోరారు. దశలవారీగా తనవంతు సహాయం అందజేస్తారని, జర్నలిస్టుల సంక్షేమంగా లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : భూముల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని జిల్లా కలక్టరు తెలిపారు. గురువారం రెవిన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మద్య కాలంలో భూ ఆక్రమణలకు సంబంధించి ఎక్కువ పిర్యాదులు అందుతున్నాయని, వాటిని ఎట్టిపరిస్థితులలోను ఉపేక్షించకూడదన్నారు. గ్రామ స్థాయిలో రెవిన్యూ అధికార్లు గ్రామాలలో గల ప్రభుత్వ భూముల వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాలు 22ఎ లో నమోదు చేయాలని తెలిపారు. మండల తహశీల్దార్లు సెప్టెంబరు 1 నుండి 10 వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితి వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించినట్లయితే ఆక్రమణదారులపై తక్షణం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి వెంటనే కౌంటర్లు ఫైల్ చేయాలని, కోర్టునకు సమర్పించిన పిదప అక్నాలడ్జ్మెంటు తీసుకొని, కలెక్టరు కార్యాలయంనకు అందజేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి వార్తా పత్రికలలో వచ్చే నెగిటివ్ వార్తలు పై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సదరు నివేదికలను జాయింటు కలెక్టరు కు పంపించాలన్నారు. పత్రికలలో వార్తకు రిజాయండరు జారీ చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలక్టరు ఎం. వేణు గోపాలరెడ్డి, జి.వి.ఎం.సి. కమీషనరు జి.సృజన, ఐ.టి.డి.ఎ. పోజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, నర్సీపట్నం సబ్ కలక్టరు ఎ.మౌర్య, జిల్లా రెవిన్యూ అధికారి ప్రసాద్, సూపరింటెండెంట్ ఎం .సూర్యకళ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 12 నార్మల్ వెంటిలేటర్ సెట్లు అందజేత

## రిమ్స్ అత్యవసర విభాగానికి అందజేసిన జనసైనికులు, మెగా అభిమానులు

## జిల్లా జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అప్పగింత

## జనసైనికులు, మెగా అభిమానులను అభినందించిన జాయింట్ కలెక్టర్



శ్రీకాకుళం : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ,జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా గురువారం శ్రీకాకుళంలోని రిమ్స్ అత్యవసర విభాగానికి 12 నార్మల్ వెంటిలేటర్ సెట్లను జనసైనికులు,మెగా అభిమానులు కలిసి అందజేసారు. మెగా బ్రదర్ నాగేంద్రబాబు పిలుపు మేరకు జిల్లాలోని జనసైనికులు,మెగా అభిమానులు కలిసి కోవిడ్ క్లిష్ట సమయంలో వైద్య సహాయం అందించడంలో ఉపయోగపడే నార్మల్ వెంటిలేటర్ కిట్లను రిమ్స్ కు ఇచ్చారు.ఆక్సిజన్ సిలెండర్ ,వాల్వ్ ,మాస్క్ లతో కూడిన నార్మల్ వెంటిలేటర్ సెట్లను రిమ్స్ అధికారులకు జిల్లా జాయింట్ జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులు మీదుగా అందజేసారు. జిల్లా కో ఆర్డినేటర్లు తైక్వాండో శ్రీను,సయ్యద్ విశ్వక్ సేన్ ,క్రాంతిశ్రీల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

ఆక్సిజల్ సిలెండర్ కిట్లు అందజేసిన తర్వాత సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచాన్ని కోవిడ్ వణికిస్తున్న తరుణంలో అత్యవసర వైద్య సహాయం అందజేసేందుకు ఉపయోగపడే నార్మల్ వెంటిలేటర్లను అందజేయడంలో భాగస్వామ్యులైన జన సైనికులకి, మెగా అభిమానులను అభినం దిస్తున్నామన్నారు. కరోనా బారిన పడి తీవ్ర అస్వస్థతకు గురైన వారికి చికిత్స అంద జేయడంలో మూవి ఆక్సిజన్ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అటువంటి వాటిని అందజేసి అత్యవసర చికిత్సలు అందించేందుకు జనసైనికులు,మెగా అభిమానులు దోహదపడే వారవుతున్నారన్నారు. అత్యవసర విభాగల నుంచి వార్డులకు కరోనా బాధితులను తీసుకువెళ్లే సమయంలో మూవింగ్ ఆక్సిజన్ కిట్లు( నార్మల్ వెంటిలేటర్లు) కీలకమన్నారు. ఆ కిట్లను రిమ్స్ ఆసుపత్రికి అందజేయడం ఇక్కడ చికిత్సకు వచ్చే రోగుల అవి ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.

కరోనాని ఎదుర్కోవడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో స్వచ్చంధ సంస్థలు భాగస్వామ్యులైతే మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందజేయవచ్చని జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉత్త రాంధ్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి వైశ్యరాజు మోహన్ తో పాటు జనసైనికులు టెక్కలి నియోజకవర్గ నాయకులు కూరకుల యాదవ్ ,శ్రీధర్ ,దమ్మలవీది ఉదయ్ తో పాటు రాంచరణ్ యువశక్తి ప్రతినిధులు తైక్వాండో గౌతమ్ ,తేజ,అల్లు అర్జున్ యువత నవీన్ ,సాయిదరమ్ తేజ్ యువత ప్రతినిధులు జోగిపాటి వంశీ, కిరణ్ తో పాటు పలువురు మెగా అభిమానులు,జనసైనికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్- 2021లో ఉత్తమ ర్యాంకు సాధన దిశగా విశాఖ నగరం

- ప్రతీ ఇంటిలో వేరుచేసిన చెత్తనే విధిగా సేకరించాలి.
- తడి చెత్త నుండి ఇంటివద్ద ఎరువు తయారీకి ప్రజలకు అవగాహన పరచండి.
- సీజనల్ వ్యాధులను అరికట్టడానికి చర్యలు చేపట్టండి.
- కోవిడ్ సోకిన వారి ఇళ్ళ వద్ద సోడియం హైపోక్లోరైట్ ద్రావకం తప్పకుండా చల్లించాలి.

- జివియంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2021 నందు విశాఖపట్నం ఉత్తమ ర్యాంకు సాధన దిశగా అందరం పని చేయాలని జి.వి.యం.సి. కమిషనర్ డా. జి.సృజన అన్నారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్- 2021 నందు పొందుపరచిన అంశాలపై వుడా చిల్డ్రన్ ఎరీనాలో అధికారులతో కమీషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ, గత సంవత్సరం విశాఖపట్నానికి 9 వ ర్యాంకు సాధనకు కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్ లో విశాఖ మరింత మెరుగైన స్థానం సాధించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటినుండి వేరు చేసిన చెత్తనే సేకరించాలని, చెత్తను తీసుకుని సిబ్బంది వేరు చేయకూడదన్నారు. ప్రతీ ఇంటిలో చెత్తను వేరు చేయడం, తడి చెత్తనుండి సేంద్రియ ఎరువును తయారు చేయడం వాటిపై ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు జరపాలన్నారు. నివాసిత సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మురికివాడలలో గల ఇళ్ళకు తడి, పొడి మరియు ప్రమాదకరమైన చెత్తను వేరు చేయుటకు నీలం, పచ్చ, ఎరుపు రంగు చెత్త బుట్టలను ఉచితంగా అక్టోబర్ 2 వ తేదీనాడు సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేయమని అదనపు కమీషనర్ డా.వి. సన్యాసిరావు కు సూచించారు. ఒక సచివాలయం పరిధిలో ఎన్ని ఇల్లు, ఎన్ని వాణిజ్య సముదాయాలు, ఎన్ని బల్క్ వేస్ట్ జనరేటర్లు వద్ద ఎంత చెత్త రోజూ ఉత్పత్తి అవుతున్నది, ఎంత చెత్త విభజన జరుగుతున్నదని రోజువారీ నివేదికను కమీషనర్ కు సమర్పించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్- 2021 కార్యక్రమాలలో భాగంగా ప్రజా మరియు సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, వాటికి కావలసిన సదుపాయాల వివరాలను తెలపాలన్నారు. విశాఖకు ఉత్తమ ర్యాంకు దిశలో GFC 7 స్టార్ రేటింగ్ పొందుటకు రానున్న రోజులలో లిట్టర్, కాంపేక్టర్, డంపర్ బిన్ లను తొలగించవలసి ఉంటుందన్నారు. అందుకు ఇప్పటినుండే చెత్త సేకరణ శతశాతం జరపాలన్నారు. శానిటరీ వర్కర్లకు కౌన్సిలింగ్ చేసి వారి పనితీరును మెరుగుపరచేటట్లు చూడాలని సహాయ వైద్యాదికారులకు ఆదేశించారు. ప్రతీ మంగళవారం శానిటేషన్ మీటింగ్ తప్పనిసరిగా జరుగుతుందన్నారు. OWMS/FRS విధానాల ద్వారా పనితీరును మెరుగుపరచాలన్నారు. నగరంలో ఎన్ని ఇళ్ళకు UGD కనెక్షన్లు, సెప్టిక్ ట్యాంకు కనెక్షన్లు వున్నాయి? ఆయా ఇళ్ళలో సెప్టిక్ ట్యాంకులు ఎప్పుడు ఆఖరిసారిగా శుభ్రం చేశారు? అనే వివరాలను నివేదిక ద్వారా తెలపాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వినియోగం, రోడ్లపై ఉమ్మి వేయడం వాటిపై నిషేదాన్ని అమలు చేయాలని కమీషనర్ ప్రధాన వైద్యాదికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ఇకపై పెరిగే అవకాశం వున్నందున, వ్యాధుల నియంత్రణకు, నివారణకు కావలసిన చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పనితీరును తెలుసుకునేందుకు ప్రతి సోమవారం వార్డు సెక్రటరీలతో టెలీకాన్ఫరెన్స్ జరుపుతానన్నారు. కోవిడ్ సోకినవారి ఇళ్ల వద్ద తప్పనిసరిగా సోడియమ్ హైపో క్లోరైట్ ద్రావకం చల్లించే ఏర్పాట్లు చేయాలని సి.ఎం.ఓ.హెచ్. ను కమీషనర్ ఆదేశించారు. అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, స్వచ్ఛ సర్వేక్షన్ - 2021 పవర్ పాయింట్ లో వివరించిన అంశాలను అధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్ పెక్టర్లు తప్పకుండా ఆ విధులను పాటిస్తూ, నగర పరిశుభ్రతకు, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తద్వారా, విశాఖనగరం పరిశుభ్ర నగరాల జాబితాలో ఉత్తమ ర్యాంకు పొందుతుందని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో, అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జోనల్ కమిషనర్లు, సహాయ వైద్యాధికారులు, బయోలజిస్టు, శానిటరీ సూపెర్వైజర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



విశాఖకు పరిపాలన రాజధాని కోరుతూ విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో గల ఇసుకతోట ప్రధాన రహదారిపై బైఠాయించిన విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమని విజయనిర్మల మరియు విశాఖ తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు కాంచరాన గాయత్రీ తదితరులు

మొదటి పేజీ తరువాయి

# అమరావతి రైతులకు రూ. 158 కోట్లు విడుదల

నెలల పెన్షన్ 9.73 కోట్లను ఆయా రైతుల అకౌంట్లలో జమ చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమీకరణలో భాగంగా భూములు ఇచ్చిన అమరావతి రైతుల బ్యాంకు అకౌంట్లలో ఈ సొమ్ము జమ అవుతుందని పేర్కొన్నారు.

**సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం: బొత్స**

అమరావతిలో రాజధానికి భూములిచ్చిన రైతులకు కౌలు ఇవ్వలేదని ప్రజలకు రెచ్చగొడుతూ నిరసనకు దిగిన ప్రతిపక్ష నేతల తీరుపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము బుధవారమే అర్హులైన రైతుల బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేశామని... అయితే కొన్ని సాంకేతిక సమస్యల వల్లే ఆలస్యం జరిగిందని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతున్నరని మండిపడ్డారు. అదే విధంగా భూహక్కు పత్రాలను అమ్ముకున్న రైతులకి కౌలు చెల్లింపులు జరగవని బొత్స ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఇందుకు సంబంధించిన సర్వే జరుగుతోందని.. అదే విధంగా అమరావతి కౌలు రైతులకు పెన్షన్ ఐదువేల రూపాయిలకి పెంచాలని ప్రభుత్వం భావించిందని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు కోర్టుకు వెల్లడంతో సాధ్యపడలేదన్నారు. అందుకే ఈ దఫా 2500 రూపాయలే చెల్లించడం జరిగిందని స్పష్టం చేశారు. ఇక 30 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైనప్పటికీ... పట్టాలను పంపిణీ చేయకుండా ప్రతిపక్షం కోర్టుకు వెళ్లి అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవారికి లబ్ది చేకూరేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని.. దయచేసి వాటికి అడ్డు పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు అడ్డుపడితే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**అమరావతి రైతులకు ప్రయోజనాలు**

గత టీడీపీ సర్కారు హయాంలో రాజధాని నిర్మాణం కోసం 29 గ్రామాల రైతుల నుంచి భూములు సేకరించినప్పుడు ఇచ్చిన రాయితీలు, పరిహారం కంటే అధిక ప్రయోజనాలు కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అమరావతి ప్రాంతంలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పరిహార భృతిని(పెన్షన్) రూ.2,500 నుంచి ఏకంగా రూ.5 వేలకు పెంచింది. దీనివల్ల అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో 20,100 మంది భూమి లేని కూలీలకు లబ్ధి చేకూరనుంది. ఇక ఈ పెన్షన్ పెంపువల్ల ప్రభుత్వ ఖజానాపై అదనంగా నెలకు రూ.5.2 కోట్లు, ఏడాదికి రూ.60.30 కోట్ల భారం పడనుంది. 29 గ్రామాల్లో భూములిచ్చిన రైతులకు పదేళ్ల పాటు కౌలు ఇవ్వనున్నట్లు సీఆర్‌డీఏ చట్టంలో పేర్కొన్నారు.రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. ప్రాంతీయ సమానాభివృద్ధి దిశగా పరిపాలన వికేంద్రీకరణకు ఏపీ సర్కారు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.

## రాజధానిపై వచ్చేనెల 21వరకు స్టేటస్ కో

రాష్ట్ర ప్రభుత్వం భారీ అతిథిగృహాన్ని నిర్మించ తలపెట్టిందని, స్టేటస్ కో అమల్లో ఉన్నప్పుడు అతిథిగృహం నిర్మాణానికి శంకుస్థాపన ఏంటని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కార్యనిర్వాహక రాజధాని తరలింపులో ఇది కూడా ఒక భాగమేనని వాదనలు వినిపించారు. దీనిపై సెప్టెంబరు 10వ తేదీ లోపు కౌంటరు దాఖలు చేయాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది. రైతులు, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇప్పటి వరకు మొత్తం 70 పిటిషన్లు దాఖలు చేశారు. అన్ని పిటిషన్లపై త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.

## జీఎస్టీ ఆదాయం లోటు.. రాష్ట్రాలకు 2 ఆప్షన్లు!

దిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 3లక్షల కోట్లు జీఎస్టీ పరిహారం కింద రాష్ట్రాలకు చెల్లించాల్సి ఉండగా.. కేవలం 65వేల కోట్లు ఆదాయం మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే, రాష్ట్రాలకు పరిహారం చెల్లింపు అంశంపై రెండు ప్రతిపాదనలను రాష్ట్రాల ముందు ఉంచారు. ఆర్బీఐ నుంచి తక్కువ వడ్డీకి రుణం తీసుకోవడం ఒకటి కాగా.. రూ.2.35లక్షల కోట్లను ప్రత్యేక ఏర్పాటు ద్వారా రూపొందించడం రెండోది. ఈ ప్రతిపాదనలపై రాష్ట్రాలు ఏడు రోజుల్లో అభిప్రాయం తెలపాలని సూచించారు. ఈ మొత్తం లోటులో జీఎస్టీ వల్ల 97వేల కోట్లు కాగా..మిగతాది కొవిడ్ ప్రభావం వల్లేనని రెవెన్యూశాఖ కార్యదర్శి అజయ్‌భూషణ్ పాండే తెలిపారు. దాదాపు ఐదు గంటలపాటు సాగిన ఈ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్, సీనియర్ ఉన్నతాధికారులు పాల్గొనగా.. ఆయా రాష్ట్రాల ఆర్థికమంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పన్ను రేట్లు పెంచే అంశంపై చర్చించేందుకు ఇది తగిన సమయం కాదని జీఎస్టీ కౌన్సిల్ అభిప్రాయపడిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. మార్చిలో ఇచ్చిన రూ.13,806 కోట్లతో కలిపి 2020లో రాష్ట్రాలకు 1.65లక్షల కోట్లు జీఎస్టీ పరిహారంగా విడుదల చేసినట్టు చెప్పారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ - 2021 పక్కాగా నిర్వహించాలి

## క్వారంటైన్ కేంద్రాలలో భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి

## ప్రభుత్వ భూముల ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ 2021 కార్యక్రమం గూర్చి డివిజను అధికారులు, తహశీల్దార్లు, ఇ.ఆర్.ఒ., ఎ.ఇ.ఆర్.ఒ. లతో గురువారం జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరానికి ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిందని, ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. జనవరి 2021 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారు, ఓటర్ల జాబితాలో పేరు లేనివారి నమోదు, మరణించిన వారి పేర్లు తొలగింపు, కార్యక్రమం చేపట్టాలన్నారు. ఓటరు ఫోటో క్లియర్ గా ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు. ఒకే పేరుతో ఎక్కువ కార్డులు ఉంటే మొదట జారీ చేసిన కార్డు ఉంచి మిగిలిన కార్డులు తొలగించాలన్నారు. అదే విధంగా ఒకే నంబరుతో వేరువేరు వ్యక్తులకు కార్డులు జారీ అయితే మొదట జారీ చేసిన వ్యక్తికి ఉంచి మిగిలిన వారికి కొత్త కార్డులు జారీ చేయాలని తెలిపారు. పోలింగు బూతుకు 1500 ఓటర్ల ప్రకారం సర్దుబాటు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్త పోలింగు కేంద్రాలు గుర్తించాలన్నారు. పాడయిన పోలింగు కేంద్రాల స్థానంలో కొత్త పోలింగు కేంద్రాలు ఏర్పాటుకు నిబంధనల ప్రకారం నడచుకోవాలన్నారు. కొత్త పోలింగు కేంద్రాల ఏర్పాటుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు, అభ్యంతరాలు, మార్పులకు సంబంధించి డిశంబరు 15 వరకు వివిధ దశలలో జనవరి 5, 2021 వరకు పరిష్కరించి, జనవరి 15, 2021 నాటికి తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక క్వారంటైన్ కేంద్రం ఏర్పాటు చేయడమైనదని, ప్రతి మండలానికి ప్రైమరీ కాంటాక్ట్ కొరకు ఒక క్వారంటైన్ ఏర్పాటు చేయాలన్నారు.

క్వారంటైన్ కేంద్రం ఏర్పాటు చేయు భవనం కు భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఎలక్ట్రికల్ ఫిట్ నెస్, శానటరీ ఫిట్ నెస్, ఫైర్ సేఫ్టీ కి సంబంధించి సంబంధిత శాఖలనుండి సర్టిఫికెట్స్ తీసుకోవాలని తెలిపారు. జాయింటు కలెక్టరు (అసరా) వారికి నివేదికలు అందజేయాలన్నారు.

భూముల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని జిల్లా కలక్టరు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించినట్లయితే ఆక్రమణదారులపై తక్షణం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించి వార్తా పత్రికలలో వచ్చే నెగిటివ్ వార్తలు పై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సదరు నివేదికలను జాయింటు కలెక్టరు కు పంపించాలన్నారు. పత్రికలలో వార్తకు రిజాయండరు జారీ చేయాలని అదికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలక్టరు ఎం. వేణు గోపాలరెడ్డి, జి.వి.ఎం.సి. కమీషనరు జి.సృజన, ఐ.టి.డి.ఎ. పోజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, నర్సీపట్నం సబ్ కలక్టరు ఎ.మౌర్య, జిల్లా రెవిన్యూ అధికారి ప్రసాద్, సూపరింటెండెంట్ ఎం . సూర్యకళ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాడ మోహన్‌రావు మృతి పార్టీకి తీరని లోటు

**- గడిచిన పలు ఎన్నికల్లో తన విజయానికి రాడ మోహనరావు కృషి మరువలేనిది**


**- రాడ మోహనరావు మృతికి డిప్యూటీ సీఎం కృష్ణదాస్ సంతాపం**



నరసన్నపేట : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, నీటి సలహా సంఘ మాజీ అధ్యక్షుడు, సీనియర్ రాజకీయవేత్త రాడ మోహనరావు (86) మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో రాజకీయ కురువృద్ధుడైన రాడ మోహనరావు తన స్వగ్రామమైన నడగాంలో బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం ఉదయం కృష్ణదాస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ న్యాయవాదిగా మంచి పేరు సంపాదించి, మూడు దశాబ్దాలపాటు నడగాం పంచాయితీకి ఏకగ్రీవ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారని, జిల్లాలో సీనియర్ రాజకీయ నేతల్లో ఒకరిగా ఉన్న రాడ మృతి చెందడం తీరని లోటని అన్నారు. గడిచిన పలు ఎన్నికల్లో తన విజయానికి రాడ మోహనరావు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంటే ప్రత్యేకమైన ప్రేమాభిమానాలున్నాయని తెలిపారు. తాను స్వయంగా గత నెలలో అతనిని తన స్వగ్రామంలో పరామర్శించానని గుర్తు చేసుకున్నారు. ఆయన భార్య, కుమారులు, కుమార్తెలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని, అతని ఆత్మకు శాంతి కలగాలని అన్నారు.

# నేటి నుండి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో పవిత్రోత్సవములు ప్రారంభం



విశాఖపట్నం : శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పవిత్రోత్సవములు ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్యదైవం, సౌభాగ్య ప్రదాయిని అయిన విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానంలో నేటి నుండి జరుగు కార్యక్రమ వివరములు తేది: 28-08-2020 శుక్రవారం పార్ధనా సూక్తం, విశ్వక్సేనారాధనము. పుణ్యాహవచనము, సాయంత్రం 6.30 గం.లకు అఙస్రదీపా రాధనము, రక్షాబంధనము, మృత్యం గ్రహణము, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్ని ప్రతిష్టాపన, వాస్తుహెూమము, నీరాజనం, మంత్రపుష్పం తేది: 29-08-2020 స్థిరవారం విశ్వక్సేనారాధనము, పుణ్యాహము, పంచగవ్యా రాధనము, ప్రాశన, ఉదయం గం..8.30ని... అగ్ని మంధనము, త్రయాగ్నికుండేషు అగ్ని ప్రతి ష్టాపనము, ఉక్తహెూమములు, నీరాజనం, మంత్రపుష్పం సాయంత్రం 6.30ని.లకు అగ్ని ధ్యానములు, పవిత్రారాధన, రక్షాబంధనము, శయనాధివాసము, హౌత్రపశంసనము. మహా శాంతి హెూమము తేది: 30-08-2020 ఆదివారం విశ్వక్సే నారాధనము, పుణ్యాహవచనము, పవిత్ర అభిమననము, ఉదయం గం..8.30ని.. అగ్నిధ్యానములు, ఉక్తపోమము, అష్ట కళా శారాధనము, ఎ అమ్మవారికి విశేష ఆరాధనము, అష్ట కలశస్న పనము, పవిత్ర సమర్పణము, నీరాజనం, మంత్ర పుష్పములు సాయంత్రం 6.30 ని.లకు అగ్ని కుండముల యందు అగ్ని ధ్యానములు, ఉక్త హెూమములు, నీరాజన మంత్ర పుష్పములు తేది: 31-08-2020 సోమవారం విఘుక్సేనారాధనము, పుణ్యాహం, అగ్నిధ్యానములు, పూర్ణాహుతి, ఉదయం 8. గం.ల పవిత్ర విసర్జనము, క్షమాప్రార్ధనము, నీరాజనం, మంత్ర పుష్పములు, మహాదాశీర్వచనం జరుగునని ఉప కమిషనర్, కార్యనిర్వహణా ధికారి యస్‌జె.మాధవి తెలిపారు.

# దళిత మహిళపై అత్యాచారం చేసిన మానవ మృగాలను అరెస్టు చేయాలి




విశాఖ పట్నం : పంజాగుట్ట దళిత మహిళ అత్యాచార మానవ మృగాలను అరెస్టు చేయడానికి మీనమేషాలు లెక్కిస్తే బాధితురాలి ప్రాణాని కి ముప్పు పొంచి ఉందని తక్షణమే టివి యాంకర్ ప్రదీప్ తో పాటు అందరిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ బూ సి వెంకట రావు డిమాండు చేశారు.

హైదరాబాద్ పంజాగుట్ట దళిత మహిళ పై అత్యాచారం చేసిన ద్రోహులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేస్తూ విశాఖలో దళిత, మహిళ, ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా లో వెంకట రావు మాట్లాడతూ ఒక 139 మంది మహిళ పై లైంగిక దోపిడీ, లైంగిక హింస, హత్యా యత్నం, ఎస్సీ ఎస్టీ అత్యాచార నేరాలకు పాల్పడ్డారని fir నమోదై 7 రోజులు గడిచినా ఒక్కడ్ని కూడా అరెస్టు చేయక పోవడం ప్రభుత్వానికి కూడా దళితులు మహిళల పట్ల చులక భావం మా అని నిలదీశారు. కూల్ డ్రింక్ లో మత్తు మందు కలిపి అత్యాచారం చేసి నగ్న వీడియో లు నెలలు తరబడి బెదిరిస్తూ లైంగిక దోపిడీ కి పాల్పడ్డారని ఆడ పిల్ల విలపిస్తూ పిర్యాదు చేస్తే పాలకుల గుండె చలించడా దా అని ప్రశ్నించారు. విద్యార్థి సంఘం నాయకులు, టివి రిపోర్టర్, యాంకర్ ప్రదీప్, మాజీ ఎంపి కవిత పియే, ఇలా అన్ని వివరంగా పిర్యాదు చేసినా చర్యలకు ఎందుకు వెనకాడుతున్నారని నిలదీశారు. కో కన్వీనర్ కొత్తపల్లి వెంకట రమణ, ఏపి మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు బూ సి పరమేశ్వరి మాట్లాడుతూ లైంగిక వాంఛ తీర్చుకోవడానికి తుపాకీని సైతం గురిపెట్టారని నేడు పిర్యాదు చేసినందుకు కక్షతో బాధితురాలిని వెంటాడుతున్నాయి రని దోసుల ను కటకటాల్లోకి నెట్టక పోతే బాధితురాలికి ప్రాణ హాని పొంచి ఉందని హెచ్చరించారు.

జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రాంబాబు, కే ప్రసాద రావు, గుడాల జయమ్మ , కే లక్ష్మి, ఎన్ అనురాధ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అత్యాచార అక్రమ రవాణా బాధిత దళిత మహిళకు సత్వర న్యాయం జరగాలి... దోషులను కఠినంగా శిక్షించాలి

**మహిళా సంఘాల నేతలు డిమాండ్**



విశాఖపట్నం : మిర్యాల గూడకు చెందిన మైనర్ బాలిక తన 16వ ఏటనుండి ఇప్పటికి 11 సంవత్సరాలుగా అక్రమ రవాణాకు గురవుతూ 139 మందికి పైగా పలుకుబడి కలిగిన వ్యక్తుల లైంగిక దాడికి గురైన మహిళకు సత్వర న్యాయం చేయాలని, దోషు లను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం విజెఎఫ్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంత సుధీర్ఘ కాలం ఆమెపై అత్యాచారం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు.జాతీయ మహిళా కమిషన్ సభ్యులచే విచారణ జరిపించాలని తద్వారా ఆమెకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పోస్కో సైబర్ క్రైం కింద కేసు నమోదు చేయాలన్నారు.ఇందులో దోషులుగా ఉన్నా వారు సమాజంలో మంచి పలుకుబడి కలిగివారని, కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తారని, వీరి ప్రలోభాలకు లొంగకుండా నిక్షిప్తపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళకు పటిష్టమైన రక్షణ కల్పించి ఆమెకు నాణ్యమైన వైద్యం అందించాలని, ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. మహిళలపై అత్యాచారాలు, అకృత్యాలు, అక్రమ రవాణా ఇంత పెద్ద ఎత్తున్న జరుగుతున్న అడుకోలేని పాలకుల వైఖరిని వీరు వ్యతిరేకించారు. మహిళా చట్టలను సమర్ధవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు సమావేశంలో ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు ఎం లక్ష్మి, ఎ పి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ విమల, చైతన్య మహిళా సంఘం నాయకురాలు డి లలితా, పిఓ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలనగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌదరీ సేవలు మరువలేనివి



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీకి, అనకాపల్లి ప్రజలకు కీ''శే గుత్తా ప్రభాకర్ చౌదరి ''చేసిన సేవలు మరువలేనివి అని మాజీ శాసనసభ్యులు, నియోజక వర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్య నారాయణ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలతో 'అన్నగా' పిలుపించుకున్నారని అన్నారు.నియోజకవర్గంలో పార్టీ పటిష్ఠకు కృషిచేసారని అన్నారు. గురువారం గుత్తా ప్రభాకర్ చౌదరి పెద్దకర్మ సందర్భంగా ''పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ''పట్టణ అధ్యక్షుడు కెకెవిఎ నారాయణ రావు ఆధ్వర్యంలో'' నాయకులు వారికి నివాళులర్పించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బయ్యవరం గ్రామం,''ప్రమీల రాణి గార్డెన్ లో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో'' పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభాకర్



చౌదరి లేనిలోటు పార్టీలో పూడ్చలేనిదని అన్నారు.టిఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి గా, జిల్లా ఫుడ్ కమిటీ మెంబెర్‌గా, 'జెఆర్‌యూసి సభ్యునిగా' ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తు చేసు కున్నారు. అన్న ఎన్టీఆర్ పిలుపుమేరకు, పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలం దించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బిఎస్‌ఎంకే జోగి నాయుడు,బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల రామచంద్రరావు,అరెపు కామేష్,పెంటకోట రాము, వేగి వెంకట రావు, దాడి జగన్, వేగి గోపి కృష్ణ,షేక్ బాబర్, అండిబోయిన శేషు,భాను చంద్ర, జొన్నాడ సురేష్,పెంటకోట సత్య నారాయణ,తాతా రావు తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు పలు చోట్ల అన్నసమారాధన** : గురువారం ఉదయం కీర్తిశేషులు గుత్తా ప్రభాకర్ చౌదరి పెద్దకర్మ సందర్భంగా కశింకోట మండలం బయ్యవరం ప్రమీల గార్డెన్లో వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమం నిర్వ హించి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. 600 మంది పేదలకు తెలుగుదేశం పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి బొలిశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా చిన్న 4 రోడ్ జంక్షన్ లో అన్న సమారాధన ప్రారంభించారు.



అలాగే పట్ట ణంలో పూడిమడక రోడ్డు పోలమాంబ గుడి దగ్గర సురే సతీష్ నర్సింగరావుపేటలో ఆకుల నానాజీ కాండ్రేగుల సత్యనారాయణ నిర్వ హించారు. విజయరామ రాజుపేట ఆళ్ల రామచంద్ర రావు పోలవరపు త్రినాధ అండిబోయిన శేషు దాడి జగన్ పిట్ట రాజు అన్నసమారాధన కార్యక్రమం లో పాల్గొని పేద లకు పంపిణీ చేశారు. భీముని గుమ్మం జంక్షన్ లో అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు సబ్బవరపు గణేష్ పవన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు భోజనాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం గణ పతి సోమ యాదుల ఈశ్వరరావు పరమేశ్వరి పార్క్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం వద్ద పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు దూలం రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిగింది రింగ్ రోడ్ జంక్షన్ లో మారిశెట్టి శంకర్రావు దొడ్డి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో అన్న సమారాధన వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ఉయ్యూరు ప్రజలకు సేవచేస్తూనే ఉంటా

**- ఎమ్మెల్సీ యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్**

**- పేదకుటుంబాలకు రూ.15000 లు ఆర్థిక సహాయం**



ఉయ్యూరు: పట్టణం లోని సుందరం పేటకు చెందిన నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్సీ ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించారు.పప్పల నారాయణమ్మ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా, ఎలుకల ప్రసాద్ ఇటీవల మరణించడం జరిగింది. ఈ ఇరువురి కుటుంబాలకు రాజేంద్రప్రసాద్ 15,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉయ్యూరు పట్టణంలో పేదప్రజలకు ఎప్పుడు, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా, వారికి సేవ చేయ్యడానికి వారికి కుటుంబ సభ్యుడు గా ,అండగా నిలబడతానని రాజేంద్రప్రసాద్ అన్నారు సర్పంచ్ గా, జడ్పిటిసి గా,ఎంపిటిసి గా,ఎమ్మెల్సీ గా నన్ను ఈ స్థాయి కి తీసుకువచ్చిన ఉయ్యూరు ప్రజలు కుల మతాలు అనే భేదం లేకుండా,తమ సొంత బిడ్డలా ఆదరించారని రాజేంద్రప్రసాద్ అన్నారు. కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నడిమింటి పైడయ్య, మీసాల అప్పలనాయుడు, జగరోతు లక్ష్మణరావు, బూరెల నరేష్,జంపని వీరశ్రీనివాసరావు,ఈడే అంజి బాబూ, లంకా అప్పలనాయుడు, మరియు సుందరంపేట యువత పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉందని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో బక్కన్నపాలెం 11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఇతర మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు భేతని చర్చి, గాయత్రి నగర్, లక్ష్మీవానిపాలెం, కార్ షెడ్, ఎఫ్‌సిఐ లేఅవుట్, హెచ్‌పిసిఎల్ లేఅవుట్, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పసుపు అలంకరణలో స్వయంభు విఘ్నేశ్వరుని దర్శనం



పసుపు అలంకరణ లో
దర్శనమిచ్చిన స్వయంభూ విఘ్నేశ్వరుడు

చోడవరం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు స్వయంభు విగ్నేశ్వర స్వామి వారు పసుపు పూత అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో స్వామివారికి విశేషాలంకరణ నిర్వ హించి, పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. గణేష్ మాల దారుల తో పాటు స్థానిక భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# 30 మంది రోగులకు వైద్య పరీక్షలు




కొయ్యూరు : కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ ఐటిడిఎ కాలనీ వద్ద రాజేంద్రపాలెం వైద్యాధికారి ధీరజ్‌కుమార్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 30 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. జ్వరాలు అదుపులోకి వచ్చాయని, ప్రతి ఒక్కరూ వేడి నీరు తాగాలని, కరోనా వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలని, బయటకు వెళ్ళేటప్పుడు సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### మనదే బాధ్యత

పాఠశాల విద్యార్థులకు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఆన్‌లైన్ తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కరోనా సంక్షోభం ఎంతకాలం ఉంటుందో తెలియని పరిస్థితిలో విలువైన సమయాన్ని వృథా చేయడం కన్నా, ఆన్‌లైన్ బోధన సాగించడమే శరణ్యం. అందువల్లే వచ్చే నెల ఆరంభం నుంచి కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ పరిస్థితుల్లో- విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పుడు, జూన్ పూర్వార్థంలో ఎక్కువగా విద్యార్థులను సంసిద్ధులను చేయడానికే సరిపోతుంది. ఏడాదిలో అత్యంత ఎక్కువగా బోధన జరిగేది జూలై, ఆగస్టు నెలల్లో, ఆ తర్వాత నవంబర్‌లో. మిగతా నెలల్లో సెలవులు, పరీక్షలు ఇతరత్రా కారణాల వల్ల బోధనా కాలం తక్కువ. కరోనా మూలంగా విలువైన జూలై, ఆగస్టు నెలలను కోల్పోవలసి వచ్చింది. అందువల్ల ఇకనైనా ఆన్‌లైన్ బోధనను చేపట్టడం అవసరం.

టీవీ, ఫోన్, కంప్యూటర్‌లలో ఏదో ఒకదాని ద్వారా విద్యార్థులను అనుసంధానం చేయడానికి ఉపాధ్యాయులు కృషిచేయాలి. చాలా ఇళ్ళకు టీవీలు అందుబాటులో ఉన్నాయి. చాలామంది తల్లిదండ్రులు తమ కొత్త ఫోన్లను ఎట్లా వాడాలనేది అర్థం కానప్పుడు పిల్లలను అడిగి తెలుసుకుంటారు. అందువల్ల కొత్త బోధన ప్రక్రియకు పిల్లలు తొందరగా అలవాటు పడుతారనడంలో సందేహం లేదు. ఇప్పటివరకు స్మార్ట్‌ఫోన్లను పిల్లలకు ఇవ్వకుండా తల్లిదండ్రులు కొంత కట్టడి చేసేవారు. ఇప్పుడిక వారికి ఇవ్వకతప్పదు. అయినా పిల్లలు ఎక్కువసేపు ఫోన్‌పై గడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. క్రమశిక్షణతో ఆన్‌లైన్ తరగతులకు హాజరుకావడంతో పాటు హెూం వర్క్ పూర్తిచేసి పంపడం వరకు పిల్లలు చక్కగా చదువుకునే విధంగా తల్లిదండ్రులు చూడాలి. ఉపాధ్యాయులను సంప్రదిస్తూ సూచనలు పాటించాలి.

ఈ కరోనా సమయంలో ఉపాధ్యాయుల ప్రావీణ్యాన్ని పెంచడానికి విద్యాశాఖ ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించవచ్చు. ఉపాధ్యాయులు కూడా సందర్భానికి తగ్గట్టుగా ఎదగవలసి ఉంటుంది. భవిష్యత్తులో డిజిటల్ పరిజ్ఞానం లేకుంటే సమాజంలో బతుకడం కష్టం. ఇందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశాన్ని కరోనా కల్పించింది. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులుంటారు కనుక, డిజిటల్ బోధన ఉపాధ్యాయులకు ఒక కొత్త సవాలు. ఆన్‌లైన్ బోధనను అమలు చేస్తూనే, అందులో ఎదురయ్యే కష్టనష్టాలను గుర్తించి సవరించగలగాలి. డిజిటల్ బోధన ప్రయోగదశలో ఉన్నందున నిరంతరం సమీక్షించుకోవాలి, అధ్యయనాలలో భాగస్వాములు కావాలి. ఆన్‌లైన్ బోధన ప్రయోగం ఎంతవరకు విజయవంతం అవుతుందనేది ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఉమ్మడి కృషి మీద ఆధారపడి ఉంటుంది.

## అండమాన్ తెగలకు సోకిన కరోనా వైరస్



హైదరాబాద్: అండమాన్ దీవుల్లోని ఆదిమ తెగలకు కరోనా వైరస్ సంక్రమించింది. గ్రేటర్ అండమానీస్ తెగకు చెందిన నలుగురికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. దాంట్లో ఇద్దర్ని హాస్పిటల్‌లో చేర్పించారు. మరో ఇద్దరు క్వారెంటైన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. గ్రేటర్ అండమానీస్ తెగ జనాభా కేవలం 53 మంది మాత్రమే. ఆర్చిపిలాగో దీవుల్లో వారంతా ఉంటున్నారు. ఇప్పటి వరకు అండమాన్ నీకోబార్ దీవుల్లో మొత్తం 2985 కోవిడ్19 కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల్లో 41 మరణాలు సంభవించాయి. అంతరించే దశలో ఉన్న గ్రేటర్ అండమానీస్ తెగ వ్యక్తులకు వైరస్ సంక్రమించినట్లు గత వారం గుర్తించారు. పోర్ట్ బ్లెయిర్ వద్ద ఉన్న స్ట్రెయిట్ ఐలాండ్‌లో 53 మందికి పరీక్షలు నిర్వహించారు. పరీక్ష సమయంలో వారంతా సహకరించినట్లు డాక్టర్లు తెలిపారు. అండమాన్ దీవుల్లో మొత్తం 5 రకాల ఆదిమ తెగలు ఉన్నాయి. జారావాస్, నార్త్ సెంటినలీస్, గ్రేటర్ అండమానీస్, ఓంగే, షోంఫెన్ తెగలు ఉన్నాయి. దీంట్లో జారావాలు, నార్త్ సెంటినలీస్ ప్రజలు మాత్రం ఇంకా సాధారణ జనజీవితంలోకి చేరలేదు.

## వ్యబిచారం గృహంపై ఎయిర్ పోర్ట్ పోలీసు ల దాడులు






విశాఖపట్నం : వ్యబిచారం గృహంపై ఎయిర్ పోర్ట్ పోలీసు గురువారం సాయంత్రం దాడులు నిర్వహించారు . ఈమేరకు ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్ .ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . బుచ్చిరాజు పాలెం వద్ద విష్ణు ప్రియా పంక్షన్ హాల్ లో వ్యబిచారం జరుగుతుందన్న సమాచారంతో దాడులు నిర్వహించమని ముగ్గురు మహిళలు , ఇద్దరు విటులతో పాటుగా పంక్షన్ హాల్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఆరు సెల్ ఫోన్ లతో పాటుగా 8 వేల 180 రూపాయల నగదు ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసామని తెలిపారు . దాడుల్లో ఎస్ .ఐ మహేశ్వరావు , సునీత సిబ్బంది పాల్గున్నారు ....

## 1962 తర్వాత ఇదే అత్యంత క్లిష్ట పరిస్థితి : జైశంకర్



హైదరాబాద్: ఈస్టర్న్ లడఖ్‌లో చైనాతో నెలకొన్న సరిహద్దు అంశంపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ స్పందించారు. 1962 తర్వాత రెండు దేశాల మధ్య ఏర్పడ్డ అత్యంత క్లిష్ట పరిస్థితి ఇదే అని ఆయన అన్నారు. 1962లో రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధాన్ని ఆయన తన మాటల్లో ప్రస్తావించారు. వాస్తవానికి 1962 తర్వాత ఇది అత్యంత క్లిష్ట సమయం అని, 45 ఏళ్ల తర్వాత చైనాతో సరిహద్దుల్లో సైనికుల్ని కోల్పోవాల్సి వచ్చిందని, రెండు దేశాలు సరిహద్దు వద్ద మోహరించిన సంఖ్య కూడా అసాధారణంగా ఉన్నట్లు జైశంకర్ చెప్పారు. రెడిఫ్ డాట్‌కామ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జూన్ 15వ తేదీన గాల్వన్‌లో జరిగిన ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు చనిపోయారు. ఆ తర్వాత రెండు దేశాల మధ్య సైనిక, దౌత్య చర్చలు జరిగాయి. కానీ ఆ చర్చల్లో మాత్రం ఇంకా ప్రతిష్టంభన నెలకొని ఉన్నది. పొరుగు దేశాలతో సంబంధాలు బాగుండాలంటే, సరిహద్దుల్లో శాంతి, సామరస్యం అవసరమని చైనాకు స్పష్టం చేసినట్లు మంత్రి జైశంకర్ తెలిపారు. గత మూడు దశాబ్ధాలను పరిశీలిస్తే, గత మూడున్నర నెలల నుంచి ఈస్టర్న్ లడఖ్‌లో రెండు దేశాల సైనికులు ఉద్రిక్త వాతావరణాన్ని ఎదుర్కొన్నట్లు చెప్పారు. సైనిక, దౌత్య చర్చలు జరుగుతున్నా.. టెన్షన్ మాత్రం తగ్గలేదన్నారు.

గతంలో సరిహద్దు సమస్యలు దౌత్యపరంగా పరిష్కారం అయినట్లు ఆయన గుర్తు చేశారు. దీప్‌సాంగ్, చుమార్, డోక్లామ్ సమస్యలు అలాగే పరిష్కారం అయినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న అన్ని ఒప్పందాలను గౌరవిస్తూనే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారం వెతకాలన్నారు.

## ప్రపంచంలో అత్యంత విలువైన సంస్థగా ఆపిల్ రికార్డు...!



వాషింగ్టన్ : ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు కరోనా మహమ్మారి కారణంగా తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే మరి కొన్ని సంస్థలకు కలిసి వస్తున్నది. ఆపిల్ ఇంక్ 2.13 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో రికార్డు సృష్టించి ప్రపంచంలోనే అత్యంత విలువైన సంస్థగా నిలిచింది. సెర్చింజన్ గూగుల్(1.09 ట్రిలియన్ డాలర్లు), సోషల్ మీడియా దిగ్గజం(800 బిలియన్ డాలర్స్) రెండింటి మార్కెట్ క్యాపిటలైజేషన్ కంటే ఎక్కువగా ఉంది. ఆపిల్ ఆగస్ట్ 19న 2 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది.

ఈ రికార్డుకు చేరుకున్న తొలి అమెరికా కంపెనీ ఇదే. ఏప్రిల్-జూన్ 2020 క్వార్టర్‌లో భారీ లాభాలను నమోదు చేసింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఐఫోన్ సేల్స్ పడిపోయాయి. కానీ ఆపిల్ టీవీ, ఆపిల్ మ్యూజిక్, కొత్త ఐఫోన్ ఎస్‌ఈ భారీ లాభాలను తెచ్చి పెట్టింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా టాప్ కంపెనీల్లో ఆపిల్ 2.135 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఇది అమెరికా కంపెనీ. ఆ తర్వాత సౌదీ అరేబియాకు చెందిన సౌదీ ఆరామ్‌కో(2.049 ట్రిలియన్ డాలర్లు) ఉంది. అమెజాన్(1.676 ట్రిలియన్ డాలర్లు), మైక్రోసాఫ్ట్ (1.638 ట్రిలియన్ డాలర్లు), అల్ఫాబెట్ (గూగుల్-1.093 ట్రిలి యన్ డాలర్లు), ఫేస్‌బుక్(800 బిలియన్ డాలర్లు)తో అమెరికాకు చెందిన ఈ కంపెనీలు వరుసగా 3వ, 4వ, 5వ, 6వ స్థానంలో ఉన్నాయి. చైనాకు చెందిన అలీ బాబా(764.82 బిలి యన్ డాలర్లు), టెన్సెంట్(689.22 బిలియన్ డాలర్లు) వరుసగా 7, 8 స్థానాల్లో ఉన్నాయి. అమెరికాకు చెందిన కంపెనీలు బెర్క్‌షైర్ హాత్‌వే(509.54 బిలియన్ డాలర్లు), వీసా(456.87 బిలియన్ డాలర్లు), జాన్సన్ అండ్ జాన్సన్(400.34 బిలియన్ డాలర్లు) వరుసగా 9, 10, 11వ స్థానాల్లో ఉండగా, 12వ స్థానంలో తైవాన్‌కు చెందిన టీఎస్‌ఎంసీ 383.58 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిఉంది.

ఆపిల్ ఇంక్ 2 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజషన్‌తో రికార్డ్ సృష్టించింది. అమెరికా జీడీపీలో ఆపిల్ ఇంక్ దాదాపు 10 శాతంగా ఉంటుంది. భారత జీడీపీతో చూస్తే నాలుగింట మూడింతలు ఉంటుంది. 0 నుంచి 1 ట్రిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగడానికి ఆపిల్‌కు 42 ఏండ్లు పట్టింది. అయితే 1 ట్రిలియన్ డాలర్ల నుంచి 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి కేవలం రెండేళ్లు మాత్రమే తీసుకుంది. దాదాపు జూలై 31వ తేదీ నుంచి ఆపిల్ మోస్ట్ వ్యాల్యుబుల్ కంపెనీగా ఉంది. ఆపిల్ స్టార్ ప్రొడక్ట్ ఐఫోన్ వాటా 50 శాతంగా ఉంటుంది.

## కవి సమయం

### పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : దశమి ఉ.10.59; మూల ప.3.46; ప.వ.2.14ల 3.46; రా.వ.1.12ల 2.46.

శుక్రవారం 28 -08 -2020

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధిక మిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయం కృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తనను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# నిరుపేద కుటుంబాల.. ఆకలి తీర్చేందుకు..

## రూ.21లక్షల రూపాయలతో.. వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు..

### మనసున్న మహా దాతల సహకారంతో 160 రోజులుగా.. అలుపెరగకుండా సేవా కార్యక్రమాలు...



విశాఖపట్నం : కరోనా విజృంభిస్తోన్న ప్రమాదకర పరిస్థితుల్లో.. అన్నార్తుల ఆకలి తీర్చేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవా కార్యక్రమంలో నిమగ్నమైన వివేకానంద సేవా సైన్యం పేదలను ఆదుకొనేందుకు.. మనసున్న దాతలు ముందుకు రావాలి. అధ్యక్షుడు సూరాడ అప్పారావు కరోనా మహమ్మారి కారణంగా.. జీవనోపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్న .. నిరుపేద కుటుంబాలకు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచి ఆదుకుంది. వారికోసం.. 50 మంది మనసున్న మహాదాతల సహకారంతో 21 లక్షల రూపాయలు వ్యయం చేసి..భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహించింది. లాక్‌డౌన్, అన్‌లాక్‌డౌన్ సమయంలో బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, రొట్టెలు అందజేసి.. వారి ఆకలి తీర్చింది.. భయం వద్దు మేమున్నామంటూ భరోసా కల్పించింది.. కరోనా విజృంభిస్తున్న ప్రమాదకర పరిస్థితుల్లో... అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి.. వివేకానంద సంస్థ సభ్యులు.. రాత్రి, పగలు తేడా లేకుండా.. 160 రోజులుగా అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. కరోనా నిబంధనలు నిబంధనలు పాటిస్తూ.. ప్రతీ నిరుపేద కుటుంబం ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు, పండ్లు, అందించి వారి ఆకలి తీర్చారు. గోస ఆసుపత్రిలోని.. గర్భిణీలకు బాలింతలకు వారి సహాయకులకు, భవన నిర్మాణ కార్మికులకు, రిక్షా కార్మికులకు, ఆటో కార్మికులకు, క్యాబ్ డ్రైవర్లకు, కూలీలకు, రైతులకు, పారిశుధ్ధ్య కార్మికులకు, పోలీసులకు, ఆరోగ్య సిబ్బందికి, హమాలీలకు,చేపలు అమ్ముకునే మత్స్యకార మహిళలకు అల్పాహారాలు, భోజనాలు రాగిజావ, పండ్లు, హార్లిక్స్ అందజేశారు.

# ప్రభుత్వ ఆక్రమణ భూములు గుర్తింపు



దేవరాపల్లి : మండలంలో ప్రభుత్వ ఆక్రమణ భూములు గుర్తించి వాటిపై చర్యలు చేపడతామని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ డి. అరుణ్ చంద్ అన్నారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆదేశాలు మేరకు గురువారం ఆయన మండల రెవెన్యు అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ విఆర్‌ఓ లు గ్రామాల్లో సర్వే చేసి ప్రభుత్వ భూములు గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ రిపోర్ట్ ను ఎప్పటికప్పుడు తహసీల్దార్ కార్యాలయానికి అందజేయాలన్నారు. సెప్టెంబర్ 10 లోపు ఈ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, అప్పల రాజు, విఆర్‌ఓ సంఘ అధ్యక్షులు సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుడి భార్యకి ఆర్థిక సహాయం



భీమునిపట్నం : ఈనెల 8న బోటు బోల్తా పడిన సంఘటన లో మృతి చెందిన మత్స్య కారుని భార్యకు వైఎస్సార్ సిపి ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈనెల 8న బోయివీధికి చెందిన సురివిన వీర్రాజు అనే మత్స్యకారుడు ఫైబర్ తెప్ప లో 6 గురు మత్స్యకారులతో చేపల వేటకి వెళ్లి వేటచేసుకుని వస్తుండగా ఉప్పుటేరు వద్ద కెరటాల తాకిడికి ప్రమాదవసాత్తు తెప్ప కెరటాలలో చిక్కుకొని బోర్లాపడి మునిగి పోయిన సంఘటన లో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. కాగా వీర్రాజు భార్య మణికి అల్లిపిల్లి నర్సింగరావు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజి, కాసరపు ఎల్లాజి, తదితరులు పాల్గొన్నారు.

# విఓఎ ల నుండి అక్రమ వసూళ్ళు చేస్తున్న వారిని సస్పెండ్ చేయాలి




అచ్యుతాపురం : మండలంలో డ్వాక్రా సంఘాలను ఆర్గనైజ్ చేస్తున్న విఓఎ ల నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన వేతనాలలో అక్రమ వసూళ్ళు చేస్తున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన సిఐటియు నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు .2019 డిసెంబరు నుండి ప్రభుత్వం పెంచిన జీతాలను అనేక పోరాటాల నేపథ్యంలో ప్రభుత్వం ఇటివల జమ చేసింది. ఆ జీతాలలో విఓఎ ల ఒకొక్కరు నుండి రూ. 3000 వసూళ్ళు చేస్తున్న వారిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి అప్పారావు, బుద్ధా రంగారావు, సరగడం కన్నం నాయుడు తదితరులు ఉన్నారు.

# కరోనా మహమ్మారి మానవ సంబంధాలను మంట కలుపుతోంది

## కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : కరోనా మహమ్మారి మానవ సంబంధాలను మంట కలుపుతోందని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. వైరస్ తో చనిపోయిన కుటుంబసభ్యుల అంతిమసంస్కారాలను చేయకుండా వదిలివెళుతున్నారని, ఆరు గంటల తరువాత వైరస్ మృతదేహాల మీద ఉండదని వైద్యులు,వైద్య నిపుణులు చెప్పిన విషయాన్ని గుర్తుచేసుకొని వైరస్ తో మృతిచెందిన రక్తసంబంధీకుల, బంధుమిత్రులకు గౌరవంగా అంతిమ సంస్కారాలు చేయాలని నాగరాజు కోరారు. ఈ విషయంలో ఎవరికి ఎటువంటి అనుమాలున్న తననుకాని,తన ట్రస్టు సభ్యులను సంప్రదిస్తే తగిన సూచనలు సలహాలు ఇచ్చి సహాయపడతామని నాగరాజు తెలిపారు. అలాగే అవసరమైన వారికి పీపీఈ కిట్లు సరఫరా చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు.పీపీఈ కిట్లు ధరించి మృతదేహాల వద్దకు వెళ్లినా ఏమికాదని తెలిపారు.ఇంతకాలం మనతో కలిసి జీవించి వైరస్ తో చనిపోయిన కుటుంబసభ్యుల పట్ల అవమాన కరమైన రీతిలో ప్రవర్తించి వారి ఆత్మకు క్షోభ కలిగేలా ప్రవర్తించవద్దని నాగరాజు కోరారు.

# గోవాడ లో ఘనంగా పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ట



గోవాడ లో పోతురాజు స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చోడవరం : మండలంలోని గోవాడ గ్రామం మరిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద .పోతురాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పోతురాజు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు అల్లం రామ అప్పారావు, ఏడువాక శ్రీరాములు, అబ్బులు, వరలక్ష్మి, స్థానిక యువత ఏడువాక శ్రీనివాసరావు, సేనా పతి నాగు, ఏడువాక మోహన్ కుమార్, కుప్పిలి అప్పలస్వామి, భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ నగర కార్యాలయంలో మేడపాటి రవీంద్ర సమక్షంలో బీజేపీలో పలువురి చేరిక



భీమునిపట్నం : బీజేపీ నగర కార్యాలయంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర సమక్షంలో బీజేపీ నియోజక ఇంచార్జి చక్రవర్తి, బీజేపీ పద్మనాభం, ఆనంద పురం భీమిలి మండలాల కోఆర్డినేటర్ కంటుభుక్త రామా నాయుడు, బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు, బీజేపీ విశాఖ నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి ఆధ్వ ర్యంలో ప్రధాని మోదీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై...

ఆనందపురం మండలం బోని గ్రామం నుంచి 15 మంది గ్రామ పెద్దలు, వ్యవసాయదారులు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, కేంద్రం వ్యవసాయ దారులకు, గ్రామాలలో చేపట్టుతున్న కార్యక్రమాలను గ్రామస్తు లకు వివరించాలని చెప్పారు.

# గ్రామాల్లో అంగన్వాడీ పిలుస్తోంది రా కార్యక్రమాలు



అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ జివి.రమణి పిలుపునిచ్చారు. గురువారం ప్రాజెక్టు పరిధిలో జోగుంపేట, శ్రీరాం పురం గ్రామంలో అంగన్వాడీ పిలుస్తుంది రా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 26 నుంచి వచ్చే నెల 2 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో తల్లుల కమిటీలతో సమావేశాలు నిర్వహించి, వచ్చే నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సంపూర్ణ పోషణ పథకం కింద అంగన్వాడీ లబ్దిదారులు అందరికీ అదనంగా పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు.

# వికలాంగులపై దాడులు సహించం



దేవరాపల్లి : వికలాంగులపై దాడులను సహించమని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి రూరల్ జిల్లా అధ్యక్షులు గన్రెడ్డి రాము అన్నారు. స్థానిక విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరబాబు యాదవ పై జరిగిన దౌర్జన్యంకు కారకుడైన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వారిపై దాడులకు పాల్పడ్డ దుర్మార్గులు పై వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు రాష్ట్రంలో వికలాంగులకు చట్టాలు అమలు జరగడంలో మాత్రం జాప్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

# దాదాపు ఖరీఫ్ సాగు పూర్తి



దేవరాపల్లి : మండలంలో శతశాతం ఖరీఫ్ సాగులోకి వచ్చిందని మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వర్షాభావ ప్రాంతాల్లో అక్కడక్కడా ఇంకా నాట్లు వేస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం వర్షాలు లోటు కనిపిస్తుంది. అయితే రైవాడ ఆయకట్టు భూములకు ఈ నెల 5 నుంచి ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. మండలంలో ఖరీఫ్ రైతులకు 1600 టన్నులు ఎరువులు వచ్చాయని, ఇంకా 1000 టన్నుల ఎరువులు అవసరం ఉందని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దాదాపు అన్ని ప్రాంతాల్లో వరినాట్లు వేశారన్నారు.

# సచివాయాలు సందర్శన



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : మండలంలోని కొమిర, జోగుంపేట గ్రామాల్లో నిర్మాణాల్లో ఉన్న సచివాయాలు, రైతు భరోసా కేంద్రాలను గురువారం ఈవోపిఆర్‌డి లాలం సీతయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, గ్రేడ్-5 పిఎస్‌లు నవ్య, శ్రీలక్ష్మి, సచివాలయ స్టాప్, గ్రామ వాలంటీర్లు, స్థానిక నాయకులు అల్లు రాజు బాబు, గ్రేడ్-5 పిఎస్ జగదీశ్వరి పాల్గొన్నారు.

# పచ్చదనంతో నిండిన దేవరాపల్లి పోలీస్ స్టేషన్

- సమస్యలు చింత నుంచి సేద తీరేలా పరిసరాలు
- మినీ పార్కును తలపించే అందాలు
- పోలీసులు కృషి పట్ల ప్రజలు హర్షం







దేవరాపల్లి : నారు పోసేవారు.. నీరు పోయారా అన్న నానుడిని నిజం చేశారు దేవరాపల్లి పోలీసులు. స్థానిక పోలీస్ స్టేషన్ చాలా విస్తీర్ణం కలిగిన ప్రాంతం, దీన్ని సర్వాంగ సుందరంగా తీర్చి తీద్దాలని ఎస్ ఐ పి. నరసింహమూర్తి ఆకాంక్ష. దీనితో స్టేషన్ ప్రాంగణం చుట్టూ అలుము కున్న పిచ్చి మొక్కలను తీయించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి, బాదం, వివిధ రకాల పువ్వులు, అందమైన మొక్కలు వేసి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టారు.అవీ ఏపుగా ఎదగడంతో నేడు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతం పచ్చదనంతో నిండింది. ఇక్కడకు వచ్చే ఫిర్యాదు దారులకు, మండల ప్రజలకు పచ్చదనంతో కూడిన బాదం చెట్లు నీడ నిచ్చి సేదతీరుస్తున్నాయి. స్టేషన్ కు వెళ్లే రహదారిలో ఇరువైపులా వేసిన చెట్లు.. పచ్చ తోరణాలతో పరవశింపచేస్తున్నాయి. స్టేషన్ కు అవతల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఉండడంతో ఈ రహదారి గుండా వచ్చే పోయే అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలకు ఇక్కడి పచ్చని అందాలు, మినీ పార్కును తలపించేలా కనిపించిన దృశ్యాలు అలరిస్తున్నాయి. సమస్యలపై వచ్చిన ఫిర్యాదు దారులు చింతలు మరిచి కొంతసేపు సేద తీరుతున్నారు. ఇదే దేవరాపల్లి పోలీస్ స్టేషన్ ప్రత్యేకత. మండలంలో శాంతి భద్రతలు కాపాడుతూ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పచ్చలహారంగా తయారు చేసిన ఎస్ ఐ. నరసింహమూర్తి ని, సిబ్బందిని మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే ఘనత

## గత ప్రభుత్వానిది : టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు, తగరపువలస డివిజన్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పార్టీ కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. నిన్న వైసిపి నాయుకులు చేసిన ఆరోపణలు పై వారు మాట్లాడుతూ వై.సి .పి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటికి ఆయా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అవుతున్నట్లు ఆ పార్టీ నాయకులు గొప్ప గా చెపుతున్నారని, సంక్షేమ పథకాల యొక్క నగదు లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యే విధంగా రూపకల్పన చేసి నాంది పలికింది నారా చంద్రబాబునాయుడు అని గంటా నూకరాజు అన్నారు. అన్ని రుణాలను డైరెక్టుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే ఘనత గత ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాధారణ పొందిన సంక్షేమ పథకాలన్నీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాయని గంటా నూకరాజు ప్రశ్నించారు. వివిధ కొర్పో రేషన్ ల సబ్సిడీ ఋణాలుగాని, నిరుద్యోగ భృతి గాని ఎక్కడ దాచి పెట్టారని వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులను ప్రశ్నిం చారు. అభివృద్ధికి సంక్షేమ పథకాలకు తేడా తెలియని మీకు నా గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014 - 2019 ఐదు సంవత్సరాల కాలంలో భీమిలి నియోజక ర్గంలో 2,800 కోట్ల రూపా యలతో ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలను చేశారని, మా ప్రభుత్వ హాయాంలో భీమిలి, తగరపువలసలో జరిగిన అభి వృద్ధికి, ఈ 15 నెలలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించుటకు నేను సిద్ధం గా ఉన్నాని గంటా నూకరాజు అన్నారు కొత్త భవనం మంజూరు చేయకుండా, స్థానిక పాలకమండలి లేనప్పుడు, ఎవరికీ తెలియకుండా మండల పరిషత్ మీటింగ్ హాల్ ని తొలగిం చాల్సిన అవసరం ఏమొచ్చిందని అన్నారు. మత్స్యకారులకు ప్రత్యేకంగా గుర్తింపు వచ్చింది నారా చంద్రబాబునాయుడు హయాంలోనే. 50 సంవత్సరాలు వయస్సు నిండిన మత్స్యకారులకు ఫించన్ సౌకర్యం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కు తాదని అన్నారు.తగరపువలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ. చిల్లపేట చెరువుకోసం రూపకల్పన చేసింది, నిధులు కేటాయించింది టీడీపి హయాంలోనే, అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మారోజు సత్యవరప్రసాద్, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, పిల్లా రాజేష్, ఊళ్ళ దుర్గా రావు, వాసుపల్లి వంశీ, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, గూడుపు రాజు, జలగడుగుల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కత్తి తో యువకుడు దాడి - ఇద్దరి కి గాయాలు



భీమునిపట్నం : జీ వీ ఎంసి నాల్గవ వార్డ్ నిడిగట్టు లో ఓ యువకుడు కత్తితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నాల్గవ వార్డ్ నిడిగట్టు లో ఎం హేమ అనే మహిళ వార్డ్ వాలంటీర్ గా విధులు నిర్వ హిస్తోంది ఇదే ప్రాంతానికి చెందిన ఊళ్ళ చిన్నారావు (మాస్) అనే యువకుడు హేమను గత కొంత కాలంగా వేధిస్తున్నాడు. ఈ విషయాన్ని తన భర్త శ్రీనివాసరావు కి తెలిపింది. అయితే శ్రీనివాసరావు గ్రామ పెద్దలకు నాయుకులకు ఈ విషయాన్నీ చెప్పాడు దీనిపై వీరు మంగళవారం చిన్నారావు ని పిలిపించి మందలించారు. చిన్నారావు ని వార్డ్ సచివాలయం కి రాకుండా కట్టడని చేయాలని నిర్ణయించారు. అయితే దీనిపై చిన్నారావు ఆక్రోశించి తన స్నేహితులతో కలిసి గురువారం సాయంత్రం కాపు కాచి శ్రీనివాసరావు పై కత్తి తో దాడికి దిగారు శ్రీనివాసరావు తమ్ముడు ప్రసాద్ అడ్డుకున్నాడు ఈ దాడిలో శ్రీనివాసరావు చెయ్యి పూర్తిగా విరిగి పోయింది. ప్రసాద్ తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి.

వీరిని వెంటనే భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విష మించడంతో కేజీ హెచ్ కి తరలించారు.భీమిలి పోలీసులు కేసు నమోదు చేసారు ఈ దాడికి ఉపయోగించిన కత్తి ని స్వాధీనం చేసుకున్నారు.చిన్నారావు పరారీలో ఉన్నాడు.

## జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఈబి దాడులు

- స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. శ్రీదేవీరావు



విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో విజయనగరం 1 టౌన్, పూసపాటిరేగ, బొబ్బిలి, పార్వతీపురం రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలలో దాడులు నిర్వ హించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ట్రాక్టర్లు, 300 నాటుసారా పాకెట్లు, 92 లీటర్లు నాటుసారా, 625 క్వార్టరు బాటిలు మద్యం పట్టుకొన్నట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు గురువారం తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. విజయనగరం 1 టౌన్ పి.ఎస్ పరిధిలో, స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌వద్ద అక్రమంగా తరలిస్తున్న 600 క్వార్టరు బాటిల్లును, 01 ఆటో, 01 మోటారు సైకిలును స్పెషల్ బ్రాంచి సిబ్బంది స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం, 1 టౌన్ పోలీసులకు అప్పగించినారు. విజయనగరం 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. విజయనగరం 1 టౌన్ పి.ఎస్ పరిధిలో, కంటోన్మెంట్ ఏరియాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును ఎస్ఈబి సిబ్బంది స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, తదుపరి చర్యల నిమిత్తం 1 టౌన్ పోలీసులకు అప్పగించినారు.

పూసపాటిరేగ పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. బొబ్బిలి పి.ఎస్ పరిధిలో 80 లీటర్లు నాటుసారా, 300 నాటుసారా పాకెట్లు, 02 మోటారు ఆటోలు స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. పార్వతీపురం రూరల్ పి.ఎస్ పరిధిలో 12 లీటర్లు నాటుసారా, 25 క్వార్టరు బాటిల్లు మద్యం, 01 ఆటో స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది, మరియు స్థానిక పోలీసులు పాల్గన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు

## సాయం అందించిన మనసున్న దాతలు..

విశాఖపట్నం : వైసీపీ దక్షిణ సమన్వయకర్త ద్రోణంరాజు శ్రీనివాస్, కంచర్ల రామకృష్ణ ట్రస్టు, విశాఖ అన్నదాత మట్టపల్లి హనుమంతరావు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, లీడర్ దినపత్రిక ఎడిటర్ వి వి రమణ మూర్తి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ప్రముఖ సంఘ సేవకులు ఏం సత్యనారాయణ రాజు, వంకాయలు తాతాజీ, గాయత్రి పరివార్, అక్షయపాత్ర ఫౌండేషన్, ప్రముఖ సంఘ సేవకులు విల్లూరి భాస్కర రావు, కొల్లి సింహాచలం, డి ఎస్ అగర్వాల్, ఎన్.ఎన్.ఎస్ పాత్రుడు, చింతపల్లి పోతరాజు, అచ్చి రాజు మిత్రబృందం, ఇల్ల రాజు రవీంద్ర భరత్ మణికుమార్, ముజీఫ్ ఖాన్ వంటి మనసున్న 50మంది దాతలు సాయం అందిం చారని అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు.

దాతల పేర్లను సంస్థలోని బోర్డుపై.. లిఖించడం జరుగుతుందని ఆయన వెల్లడిం చారు. ఇప్పటివరకు నిరుపేద కుటుంబాలకు.. పంపిణీ చేసిన.. బియ్యం బస్తాలు, కందిపప్పు బస్తాలు, నిత్యావసర వస్తువులు, కూరగాయల విలువ రూ. 21 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలియజేశారు. జీవనోపాధి లేక, పనులు లేక, చేతిలో డబ్బులు లేక, ఇప్పటికీ వేలాది నిరుపేద కుటుంబాలు వేలాది ఆకలితో ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఆర్థికంగా అనేక అవస్థలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు.అటువంటి నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చేందుకు మనసున్న దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దాతలు ముందుకు వస్తే సేవా కార్యక్రమాలను ఇంకా భారీ స్థాయిలో కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు.

## ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

- జూలై 2020 విద్యా సంవత్సరానికి ఆగస్టు 31 వరకు ప్రవేశాలు
- ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రవేశాలు
- ద్వితీయ, తృతీయ సంవత్సరాల ప్రవేశాలు కూడా...

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2020 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడూవును ఆగస్టు 31 వ తేదీ వరకు పెంచింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. ఇప్పటికే అందు బాటులో ఉన్న కోర్సులతోపాటు మొత్తం 13 ఆన్లైన్ కోర్సులకు, సుమారు 180 దూరవిద్యా కోర్సులకు అడ్మిషన్లు జోరుగా కొనసాగు తున్నాయి. అన్ని రకాల సర్టిఫికేట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులలో ప్రవేశాలకు ఆగస్టు 31 వరకు అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందే వీలుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. https://ignouad-mission.samarth.edu.in కొత్త ప్రవేశాలతో పాటు ఇదివరకు ఇగ్నో డిగ్రీ, పి.జి. కోర్సుల్లో ప్రవేశాలు పొంది ఇప్పుడు ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చేరగోరేవారు కూడా ఆగస్టు 31 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 5 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది.

ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థుల కోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడ వచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## కిట్లు విక్రయించిన వారు సస్పెన్షన్

- రాపిడ్ కిట్ల విక్రయం వ్యవహారంలో ముగ్గురు లాబ్ టెక్నీషియన్లు సస్పెన్షన్
- క్రిమినల్ కేసులు నమోదు
- విధులలో అలసత్వం చూపేవారిపైన, తప్పుడు పనులు చేసే వారిపైన కఠిన చర్యలు



శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ - 19 పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని వార్డు, గ్రామ సచివాలయ విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు గురు వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం కిట్లను సమకూర్చుతుందని, వాటితో నమూ నాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అయితే కోవిడ్ నమూనా కిట్లను కొంత మంది విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పలాస సామాజిక ఆసుపత్రిలో లాబ్ టెక్నీషియన్లు గిన్ని నారాయణ, సల్లా శ్యామ్ కుమార్., పలాస ముఖ్య మంత్రి ఆరోగ్య కేంద్రం లాబ్ టెక్నీషియన్ గునితి వెంకట రమణ కోవిడ్ - 19 రాపిడ్ కిట్లను రూ. 2 వేలు చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని జాయింట్ కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముగ్గురు లాబ్ టెక్నీషియన్లను సస్పెన్షన్ చేసామని, వారిపై క్రిమినల్ కేసుకు ఆదేశించామని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎంతో నిబద్ధత, అంకితభావంతో కోవిడ్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ నియంత్రణకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన చేపడుతున్న సంగతి విదితమేనని చెప్పారు. విధుల నిర్వహణలో అలసత్వం చూపినా, తప్పుడు పనులు చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు చేపట్టడంలో వెనుకాడేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## మండలంలో మరో ఐదు కరోనా కేసులు

గొలుగొండ : గురువారం గొలుగొండ పిహెచ్‌సిలో నిర్వహించిన కరోనా పరీక్షల్లో ఐదు గురికి పాజిటివ్ నిర్ధారణ అయినట్లు గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి ధనలక్ష్మి తెలిపారు. మండలంలో ఒక గర్భిణీకి, చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు, ఎంపిడిఒ కార్యాలయంలో పని చేస్తున్న ఒక ఉద్యోగికి, చీడిగుమ్మల గ్రామానికి చెందిన ఒక యువకునికి కరోనా పాజిటివ్ వచ్చి నట్లు నిర్ధారణ అయింది.

దీంతో మండలంలో ఇప్పటి వరకు 34 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది.

## కరోనా మృతులకు

## ఒక రోజు వేతనం విరాళం

విశాఖపట్నం : ప్రజా రవాణా శాఖ లో పనిచేస్తూ కరోనాతో మృతి చెందిన ఉద్యోగుల సహాయార్థం ఒక రోజు వేతనాన్ని ఇవ్వనున్నామని వై.ఎస్.ఆర్.ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి తెలిపింది. ఈ సందర్భంగా ఆ శాఖ కమిషనర్‌కి అధ్యక్షులు ఆర్.దేవరాజులు, కార్యని ర్వాహక అధ్యక్షులు వి.జయరావు, ఉపాధ్యక్షులు ఎ.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉప ప్రధాన కార్యదర్శి జి.పి.రావు తదితరులు వినతి పత్రం అంద జేశారు. గత ఐదు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ 19 విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజా రవాణా శాఖ అస్తవ్యస్తంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా లాక్డౌన్ అమలుకాగా రవాణా సేవలు లేఖ ఉద్యోగులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం మార్గసుత్రలు కారణంగా రవాణా సేవలు మొదలు పెట్టడం జరిగింది, కరోనా నిర్మూలనలో బాగంగా ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య, పోలీస్ పారిశుద్ధ్య శాఖలతో కలసి కరోనా వారియర్స్ గా పని చేశారు. ఇందులోభాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 మంది కరోనా తో మరణించరు, అలాగే మరికొందరు పాజిటివ్ వచ్చి చికిత్స పొందుతున్నారు. మనతో కలిసి పనిచేసి కరోనా తో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయాలనే లక్ష్యంతో కమిటీ తీసుకొందని తెలిపారు.

వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం తో పాటు సంక్షేమం దిశగా కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం సెప్టెంబర్ 1న సి.పి.ఎస్. చేస్తున్న నిరసన కార్యక్రమంలో తమ సభ్యులు హాజరు కావాలని సంఘం అధ్యక్షుడు ఆర్.దేవ రాజులు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రావు సబ్యులను కోరారు.

# జీజీహెచ్‌కు ఆక్సిజన్ సిలెండర్లు అందజేత



కాకినాడ : సెప్టెంబర్ 2న జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఉభయ గోదావరి జిల్లాలలకు సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వా సుపత్రికి జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు పంతం నానాజీ ఆధ్వర్యంలో జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఇరవై ఆక్సిజన్ యూనిట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ తమ నాయకుడు ఇచ్చిన పిలుపు మేరకు జనసైనికుల సహకారంతో ఆక్సిజన్ యూనిట్లు అంద జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్, జనసైనికులు. దేవు మధు వీరేష్, అడబాల సత్యనారాయణ, చక్కపల్లి చంటి, నల్లం శ్రీనివాస్, జ్యోతి, నరేష్, నూకరాజు, బుజ్జి, కామరాజు, రమేష్, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో ప్రమాదాల కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

## పరిశ్రమలలో తనిఖీలు చేపట్టిన జేసి జి.రాజకుమారి



కాకినాడ రూరల్ : పరిశ్రమలలో జరిగే ప్రమాదా లను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు జాయింట్ కలక్టర్ జి.రాజకుమారి తెలిపారు. గురువారం జేసి (డబ్ల్యూ) నేతృతత్వంలో పరిశ్రమలు, కర్మాగారాలు, బాయిలర్స్, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ, అగ్ని మాపకశాఖలతో కూడిన బృందం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో ఉన్న వివిధ పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జేసి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలకు అవకాశం ఉన్న 179 పరిశ్రమల తనిఖీల నిర్వహణను 3 నెలల్లో పూర్తి చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు.దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు ఉన్నాయన్నారు.కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలోని బీపీసీఎల్,హెచ్‌పీసీఎల్, ఐఎంసీ, ఐవోసీఎల్, సాయి సంహిత స్టోరేజెస్, భారత్ ఎంటర్ ప్రైజస్, అదానీ ఆగ్రో ఆయిల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీల్లో తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రమాదాల నివారణకు వీటిలో పనిచేస్తున్న ఉద్యోగులు,సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.అదే విధంగా దాదాపు 50కి పైగా కర్మాగారాలతో పాటు రొయ్యలు, చేపల పరిశ్రమలు కూడా శీతల ప్రక్రియకు అమ్మోనియం నైట్రేట్ ఉపయోగిస్తున్నాయని వెల్లడించారు.వీటిని కూడా పూర్తిస్థాయిలో తనిఖీ చేయనున్నట్లు చెప్పారు. పరిశ్రమల భద్రత విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీచేసి,తక్షణం తగిన జాగ్రత్తలు తీసుకునేలా ప్రత్యేక బృందం కృషిచేస్తుందని జేసి రాజకుమారి తెలిపారు.

# గార్బేజికి కూడా కొత్తపన్నులు వేయడం సమంజసం కాదు : ఇంజనీర్ గట్టి



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ సిటీమరియు రూరల్ పరిధిలో కొత్తగా గార్బేజి జనరేట్ అవుతున్న వివిధ రకాల వ్యాపారసంస్థలు మరియు నివాస ప్రాంతాలనుండి యూజర్ చార్జీలపేరుతో కొత్తపన్నులు వేయ్యడం సమంసజంకాదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఇంజనీర్ గట్టి సత్యన్నారాయణ అభిప్రాయపడ్డారు. ఈమేరకు నగరపాలక సంస్థ కమీషనర్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి ఈ పన్నులవిధానాన్ని అందజేయాల్సిందిగా కోరారు. కొత్తగా 32రకాల పన్నులతోపాటు గ్రామీణప్రాంతంలోకూడా పన్నులను వసూలుచేసేందుకు ఇటీవలజరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం అంగీకరించడం బాధాకరమని ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం అనేకరకాలుగా పన్నులను వసూలుచేస్తూ ప్రజలపాలిట కుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతీసం॥ చెల్లించే ఇంటిపన్నులలో ఇదేతరహా యూజర్ చార్జీలను వసూలుచేయడం జరుగుతోందని అదనంగా కొత్తపన్నులు వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రజలకు సంక్షేమ పథకాలపేరుతో నగదును అందజేస్తున్నట్లు ప్రకటనచేస్తూ మరోవైపునుండి కొత్తపన్నుల విధానంతో వాటికి రెట్టింపు మొత్తాను వసూలుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అపార్టుమెంటులు చిన్నచిన్న వ్యాపార సంస్థలు ప్రింటింగ్ ప్రెస్‌లు రిటైల్‌మరియు హోల్‌సేల్ వ్యాపార సంస్థలు కూరగాయలు మరియు పండ్ల వ్యాపారస్తులు ఇలా అనేరకాల సంస్థలు వ్యక్తుల నుండి కొత్తగా ఈ పన్నులను వసూలుచేయడం సమంజసంకాదని ఈ మొత్తం తిరిగి వినియోగ దారునిపైనే పడే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. యూజర్ చార్జీలు నెలవారి చెల్లించని వారికి భారీగా అప రాధ రుసుమును విధించడం జరుగుతుందన్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావిస్తూ నెలవారి గార్బేజ్ కొత్త పన్నులను చెల్లించడమే ఇబ్బందిగా ఉన్న ప్రజలకు తిరిగి అపరాధ రుసుముల పేరిట భారీగా వసూలు చేయడం పట్ల ప్రజలనుండి ఆందోళనలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.

# రోటరీ బ్లడ్ బ్యాంక్‌లో కరోనా రోగులకు ప్లాస్మా విభాగం ఏర్పాటు

కాకినాడ : రోటరీ బ్లడ్‌బ్యాంక్‌లో కరోనా వ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్లాస్మాను అందించడానికి అవసరమైన ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసినట్లు బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డి.ఎ.ఎన్. ప్రసాదవర్మ, కార్యదర్శి కసిరెడ్డి నరసింహా రావు తెలిపారు. తొలి ప్లాస్మా డోనర్‌ద్వారా ప్లాస్మాను సేకరించడం జరిగిందని వారు వివరించారు. ప్లాస్మా దానం చేయడానికి కొన్ని అర్హతలు ఉన్నాయని వాటిని కార్యదర్శి కసిరెడ్డి నరసింహారావు వివరిస్తూ కరోనావ్యాధినుండి విముక్తిపొంది ఆరోగ్యంగా ఉన్నవారినుండి ఈ ప్లాస్మా సేకరించడం జరుగుతుందని కనీసం 50 కిలోలు కంటే ఎక్కువ బరువు కలిగి ఉండాలని దీర్ఘకాలిక పరిస్థితికి చికిత్స పొందుతున్నప్పటికి మంచి ఆరోగ్యంతో ఉన్నవారు కోవిడ్‌గా ధృవీకరించబడిన రోగ నిర్ధారణ కలిగి ఉండాలని వారు పూర్తిగాకోలుకున్న 14రోజుల వ్యవధి ఉండాలన్న నిబంధనను కూడా వివరించారు. అన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే సహాయంచేయడానికి సిద్దంగా ఉన్నవారు తమ బ్లడ్‌బ్యాంక్‌ను సంప్రదించవచ్చని అర్హత కలిగిన దాతలు ప్రతి 28రోజులకు అనుకూలమైన ప్లాస్మాను అందించడానికి అర్హులని ఆయన వివరించారు. కరోనా నుండి విముక్తి పొంది ఆరోగ్యంగా ఉన్నవారిలో రోగ నిరోధక శక్తితాలూకు కణాలు కొన్ని వారాలపాటే ఉంటాయని తరువాత అది కనుమరుగవుతుందని చెప్పారు. సకాలంలో ప్లాస్మాను దానం చేయడంద్వారా కోవిడ్‌రోగిని రక్షించడమేకాక ఆ కుటుంబానికి ప్రాణదానం చేసినవారవుతారని ఆయన వివరించారు. ప్లాస్మాదానంచేయడంవల్ల మనిషిలో ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవదని అన్ని జాతీయ అంతర్జాతీయ వైద్యసంస్థలు ధృవీకరిస్తున్నాయని ఆయన గుర్తుచేసారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ఆరోగ్య సేవాకార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తు బ్లడ్ బ్యాంక్‌లోకూడా రోగులకు అవసరమైన రక్తాన్ని సకాలంలో అందించి వారి వారికి కొత్త జీవితాన్ని అందించడమేకాక ప్లేట్‌లెట్స్ విభాగాన్ని కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కరోనా వంటి సమయంలో ఇటువంటి విభాగాన్ని ఏర్పాటుచేయడాన్ని ఎంతో ఆనందంగా భావిస్తున్నామని ఆరోగ్యస మాజానికి రోటరీ ఎల్లప్పుడు స్వాగతం పలుకుతూ ఉంటుందని చెప్పారు. కరోనా వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి మీరిచ్చే ప్లాస్మా ఎక్కించడం ద్వారా ఆయనకు పునర్జన్మ ఇచ్చిన వారవుతారని తెలిపారు.

# కరోనాకు చికిత్స పొందే వారికి ప్లాస్మాను దానం చేసి ప్రాణదాతలు కండి

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్



విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న స్పెషల్ పార్టీ, ఆర్మ్‌డ్ రిజర్వు మరియు హోంగార్డు విభాగాలకు చెందిన 30మంది పోలీసులు కరోనాకు చికిత్స పొంది, కరోనాను జయించి, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలకు సేవ చేసేందుకుగాను విధులకు పునరంకితం అవుతున్న పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్ మరియు స్వచ్ఛంద సంస్థలు, జిల్లా పోలీసు యంత్రాంగం గురువారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద స్వాగతం పలికి, వారిని సాదరంగా విధులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి మాట్లాడుతూ ా లాక్‌డౌన్ సమయంలో 24 గంటలు విధులను సమర్థవంతంగా నిర్వహించిన కారణంగా రాష్ట్రంలో చాలా కాలం జిల్లాను గ్రీన్‌జోన్‌లో నిలపగలిగామన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వలస కార్మికులు మన జిల్లాకు రావడం, జిల్లా గుండా వెళ్ళడంతో వైరస్ వ్యాప్తి ప్రారంభమైందన్నారు. క్రమేపీ పోలీసులుకూడా కోవిడ్ 19 బారిన పడ్డారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 400మంది పోలీసులు కరోనా బారిన పడ్డారన్నారు. కరోనా సోకుతుందని తెలిసినప్పటికి పోలీసులు విధుల్లో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా పని చేసారన్నారు. మీరు నిర్వహించే విధుల వలన మీతోపాటు మీ కుటుంబ సభ్యుల ప్రాణాలకు ముప్పు ఉంటుందని తెలిసినప్పటికి ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో త్వరితగతిన కోలుకున్నారన్నారు. కరోనా నుండి కోలుకున్న వారు తమ తోటి ఉద్యోగులకు, ప్రజలకు జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించి, వారి ప్రాణాలకు ఎటువంటి ముప్పు రాకుండా చర్యలు చేపట్టే విధంగా సలహాలను ఇవ్వాలన్నారు. అంతేకాకుండా, కరోనాతో తీవ్రంగా పోరాడే బాధితులకు ప్లాస్మాను దానం చేసి, వారి ప్రాణాలను నిలపాల్సిందిగా పోలీసు సిబ్బందిని కోరారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి రాష్ట్ర డిజిపి శ్రీ గౌతం సవాంగ్ మరియు విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం, వారి సంక్షేమం, ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నారన్నారు. ప్రతీ రోజూ టెలీ కాన్ఫరెన్సులో పోలీసు సిబ్బంది ఆరోగ్యం గురించి వాకబు చేస్తూ, ఎప్పటి కప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు. ప్రత్యేకంగా ఎస్పీలోను, సబ్ డివిజన్స్‌లోను కోవిడ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి, సిబ్బంది ఆరోగ్యాన్ని సమీక్షించడం, వైరస్ సోకిన సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, క్రిటికల్ కండీషన్‌లో ఉన్నసిబ్బందిని వెంటనే హస్పిట్‌లకు తరలించడం వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

కోవిడ్ బారిన పడిన పోలీసు సిబ్బందికి బయటకు వెళ్ళలేని పరిస్థితుల ఉంటాయన్న కారణంతో జిల్లా పోలీసుశాఖ తరుపున వారికి డ్రై రేషను, డ్రై ఫ్రూట్స్ మరియు పండ్లును వారి ఇంటి వద్దకు పంపిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. ఛైల్డ్ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఎస్. అచ్చిరెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్‌లో పోలీసులు కరోనాను లెక్క చేయకుండా నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. కేశల ఫౌండేషను అధ్యక్షులు కేశల అప్పారావు మాట్లాడుతూ ఫ్రంట్ లెవెల్ వారియర్స్‌గా పోలీసులు ప్రతికూల పరిస్థితుల్లో, బహిరంగ ప్రాంతాల్లో విధులు నిర్వహించి, ప్రజలకు రక్షణగా నిలిచారన్నారు. కరోనాను జయించి, తిరిగి విధుల్లో చేరుతూ ప్రజలకు సేవలందించేందుకు పునరంకితం అవుతున్న పోలీసులకు చైల్డ్ రైట్స్ ఫోరం, కేశల ఫౌండేషను అధ్యక్షులు ఎస్. అచ్చిరెడ్డి, కేశల అప్పారావులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలను అందించి, స్వాగతం పలికి, శుభాకాంక్షలను తెలిపారు.

అనంతరం, జిల్లా ఎస్పీ బి. రాజకుమారివిధుల్లో చేరిన పోలీసు సిబ్బందికి డ్రై ఫ్రూట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్పీ డిఎస్పీవివి అప్పారావు, చైల్డ్ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఎస్. అచ్చిబాబు, కేశల ఫౌండేషను అధ్యక్షులు కేశల అప్పారావు, ఎస్పీ సిఐలు ఎన్. శ్రీనివాసరావు, జి. రాంబాబు, ఆర్ఐలు టివిఆర్‌కె కుమార్, రమణమూర్తి, పి.ఈశ్వరరావు, ఆర్ఎస్ఐలు నరసింగరావు, రమేష్, పోలీసు అసోసియేషను రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు మరియుఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**చలించిపోయిన జిల్లా ఎస్పీ రాజకుమారి**

కరోనా వారియర్స్‌ను తిరిగి విధుల్లోకి స్వాగతిస్తున్న సందర్భంగా ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబులు రాంబాబు మాట్లాడుతూ కరోనా బారిన పడిన తమలో ఎంతో ధైర్యాన్ని, స్ఫూర్తిని జిల్లా ఎస్పీగారు నింపారన్నారు. పోలీసులందరిపట్ల ఎనలేని మమకారాన్ని చూపారని, ఆమె మీద "ఏడ పుట్టిన బిడ్డవో.. ఏ తల్లి గన్న పిల్లవో.. ఎస్పీగా మాకు వచ్చినావు.. మా అందరికి ప్రాణాలు పోసినావు.. అమ్మా నీకు జోహారు.. సాటి రారు నీకెంకవ్వరు.." అంటూ చిన్న చరణంను పాడుతూ, మోకాళ్ళ మీద కూర్చుండడంతో జిల్లా ఎస్పీ బి.రాజకుమారి కండ్లు చెమర్చారు. అనంతరం, జిల్లా ఎస్పీ కానిస్టేబులు రాంబాబును జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పైకి లేవనెత్తి, సర్ది చెప్పి పంపేశారు.

# 1 నుండి 12 తరగతుల వరకు 30 శాతం

# సిలబస్‌ను తగ్గించిన ఒడిశా

భువనేశ్వర్ : కోవిడ్-19 సంక్షోభం నేపథ్యంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం 1 నుండి 12వ తరగతుల వరకు 30 శాతం సిలబస్‌ను తగ్గించింది. 2020-21 సెషన్‌కు చెందిన 1 నుండి 12వ తరగతుల వరకు పాఠ్యాంశాలను 30 శాతం తగ్గించినట్లు రాష్ట్ర పాఠశాల, మాస్ ఎడ్యుకేషన్ విభాగం పేర్కొంది. నివేదికల ప్రకారం మూడు కమిటీల ఆమోదంతో సిలబస్‌ను తగ్గించే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. విద్యార్థులు తెలుసుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యాంశాలను సిలబస్ నుండి తొలగించలేదని వెల్లడించింది.

ఒడిశా అకాడెమిక్ క్యాలెండర్ నుండి 30 శాతం సిలబస్‌ను తగ్గించినట్లు ఆ రాష్ట్ర పాఠశాల, మాస్ ఎడ్యుకేషన్ మంత్రి సమీర్ రంజన్ దాస్ తెలిపారు. నూతన సిలబస్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఒడిశా (బిఎస్ఇ), కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ ఒడిశా (సిహెచ్ఎస్ఇ), టీచర్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సిఇఆర్టి) సంబంధిత వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటుందన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన పరిస్థితుల నేపథ్యంలో 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి 9 నుంచి 12 తరగతుల సిలబస్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) సవరించిన సంగతి తెలిసిందే. ఇదేవరుసలో రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, పశ్చిమ బెంగాల్, గోవా రాష్ట్ర విద్యా బోర్డులు సైతం పాఠశాల సిలబస్‌ను తగ్గించాలని నిర్ణయించాయి.

# తెరుచుకున్న పద్మనాభస్వామి ఆలయం

హైదరాబాద్: తిరువనంతపురంలోని పద్మనాభస్వామి ఆలయాన్ని ఇవాళ భక్తుల కోసం తెరిచారు. నేటి నుంచి ఆలయం తెరిచి ఉంచనున్నారు. కరోనా వైరస్ నేపథ్యంలో అమలు చేసిన లాక్‌డౌన్ వల్ల మార్చి నెలలో ఆలయాన్ని మూసివేశారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఆ తర్వాత మళ్లీ సాయంత్రం 5 నుంచి దీపారాధన వరకు ఆలయాన్ని తెరిచి ఉంచనున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆలయ దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది.

# శ్రీశైలం జలాశయానికి మళ్లీ వరద


శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి మళ్లీ వరద వస్తోంది. బుధవారం ప్రాజెక్టు మూడు గేట్లను పది అడుగులమేర ఎత్తిన అధికారులు దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయం ఇన్‌ఫ్లో 1,49,570 క్యూసెక్కులు ఉండగా...ఔట్ ఫ్లో 1,14,914 క్యూసెక్కులుగా నమోదైంది. జలాశయంలో నీటి మట్టం గరిష్ఠస్థాయి అయిన 885 అడుగులకు చేరింది. ప్రస్తుతం 215 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జూరాల జలాశయం 16 గేట్లు ఎత్తి 1,39,886 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం ఇన్‌ఫ్లో 1.45లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 1,045 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 1,043 అడుగులకు చేరింది.

# మిల్కీ బ్యూటీకి నెగెటివ్..తల్లిదండ్రులకు పాజిటివ్



టాలీవుడ్ నటి తమన్నా తల్లిదండ్రులకు కరోనా సోకింది. తమన్నా తల్లిదండ్రులకు స్వల్పంగా అనుమానిత లక్షణాలుండటంతో వారికి కోవిడ్-19 పరీక్షలు చేయించింది. అంతేకాకుండా తనతోపాటు సిబ్బందికి కూడా పరీక్షలు చేయించింది. తల్లిదండ్రులకు పాజిటివ్ గా తేలగా..తమన్నాతోపాటు మిగిలిన సిబ్బందికి నెగెటివ్ వచ్చింది. కోవిడ్ లక్షణాలు కనిపించడంతో ముందు జాగ్రత్తగా అమ్మానాన్నకు పరీక్షలు చేయించాను. దురదృష్టవశాత్తు వారికి పాజిటివ్ వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ లో తమన్నా పేర్కొంది. వెంటనే అధికారులకు మా పరిస్థితులను వివరించాను. డాక్టర్లు, అధికారుల సాయంతో చికిత్స కొనసాగిస్తున్నాం. నాతోపాటు సిబ్బంది అందరికీ నెగెటివ్ వచ్చింది. మీ అందరి ప్రార్థనలు, ఆ దేవుడి దయ వల్ల అమ్మానాన్న త్వరగా కోలుకుంటున్నారని ఆశిస్తున్నానని పోస్ట్ లో పేర్కొంది.

# ఆస్ట్రేలియా కొవిడ్ టీకా ప్రీ క్లినికల్ ట్రయల్స్ సక్సెస్




సిడ్నీ: కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు టీకాలను అభివృద్ధి చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకూ రష్యా మాత్రమే మొట్టమొదటి వ్యాక్సిన్‌ను రిజిస్టర్ చేసింది.

అయితే, ఆస్ట్రేలియా పరిశోధకులు అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ ప్రీ-క్లినికల్ టెస్ట్‌లో సక్సెస్ అయ్యింది. మంచి ఫలితాలను చూపించింది. ఆస్ట్రేలి యాలోని క్వీన్స్‌లాండ్ విశ్వవిద్యాలయం ఈ టీకాను అభివృద్ధి చేసింది. 'మాలిక్యులర్ క్లాంప్'గా ఈ టీకాకు పేరు పెట్టింది. కాగా, దీన్ని జంతువులపై క్లినికల్ ట్రయల్స్ నిర్వహించగా సానుకూల ఫలితాలు వచ్చాయి.

ఈ వ్యాక్సిన్ ఫలితాల వివరాలను క్వీన్స్‌లాండ్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ వ్యాక్సిన్స్‌కు విడుదల చేసినట్లు జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. ఈ 'మాలిక్యులర్ క్లాంప్' వ్యాక్సిన్ వైరస్ ఉపరితలంపై ప్రోటీన్లను లాక్ చేయడం, అస్థిరపరచడం ద్వారా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థ మరింత సమర్థవంతంగా స్పందించేలా చూస్తుంది. 'జంతువుల నమూనాలలో మా మాలిక్యులర్ క్లాంప్ వ్యాక్సిన్ సృష్టించిన తటస్థీకరించే రోగనిరోధక ప్రతిస్పందన కొవిడ్ -19 నుంచి కోలుకున్న రోగులలో కనిపించే ప్రతిరోధకాల సగటు స్థాయి కంటే మెరుగ్గా ఉంది.' అని ప్రాజెక్ట్ కో-లీడర్ అసోసియేట్ ప్రొఫెసర్ కీత్ చాపెల్ చెప్పారు. జూలైలో ఈ వ్యాక్సిన్ హ్యూమన్ క్లినికల్ ట్రయల్స్ మొదటి దశను ప్రారంభించామని వెల్లడించారు. ప్రతిదీ ప్రణాళికాబద్ధంగా సాగితే ఈ ఏడాది ముగిసేలోపు టీకాను తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

# తప్పనిసరిగా మాస్క్‌ను ధరించాలి

## వయో వృద్ధులపై యువత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## 'మాస్కే కవచం' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని



విజయవాడ : కరోనా మహమ్మారిని అంతం చేయడమే ప్రధాన లక్ష్యంగా 'మాస్కే కవచం' పేరిట నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ ప్రారంభించింది. విజయవాడలోని ఆర్ అండ్ బీ బిల్డింగ్ కోవిడ్ కమాండ్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని గురువారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కోవిడ్ మహమ్మారిని అంతం చేయడమే 'మాస్కే కవచం' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి ఆళ్ల నాని అన్నారు. ఉపయోగించిన మాస్కుల్ని మూడురోజులపాటు మూసిన కవర్లో ఉంచి పారవేయలని సూచించారు. ఇలా చేస్తే ఒకరి నుండి మరొకరికి వైరస్ వ్యాప్తి చెందదని పేర్కొన్నారు. ఇళ్లల్లో వయసు మీరిన వారికి కోవిడ్ వ్యాప్తి చెందకుండా యువత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బయటికి వెళ్లినప్పుడు యువత తప్పనిసరిగా మాస్క్ ను ధరించాలని కోరారు. మాస్కుల వల్ల ప్రయోజనాల్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు మిగతా ప్రభుత్వ శాఖలన్నీ అవగాహన కల్పిస్తున్నాయన్నారు. నెల రోజుల విస్తృత ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని ఆళ్లనాని పిలుపునిచ్చారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టరు వి.వినయ చంద్



విశాఖపట్నం : గ్రామ సచివాలయాలలో గల ఖాళీల భర్తీకి సెప్టెంబరు 20 నుండి 26 తేదీవరకు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పై అధికారులతో జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్ సమావేశం నిర్వహించారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. పరిక్షలకు సుమారు లక్షాయాబది వేల మంది హాజరగుచున్నారని, పరీక్షల నిర్వహణకు 8 క్లస్టర్లుగా విభజించి, 330 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలియజేసారు. ఈ సంధర్భంగా అధికారులకు కలెక్టరు పలు సూచనలు చేసారు. పరీక్షలకు కావలసిన ట్రంకు బాక్సులు, ఇతర మెటీరియల్ వెంటనే సమకూర్చుకోవాలన్నారు. సెప్టెంబరు 1 తేదీకి కావలసిన మెటీరియల్ తెప్పించుకోవాలని తెలిపారు. స్ట్రాంగు రూం లేఅవుట్ తీసుకోవాలని, మెటీరియల్ పంపిణీలో గందరగోలం లేకుండా చూసుకోవాలన్నారు. శాటిలైట్ స్ట్రాంగ్ రూం లకు 18వ తేదీనే మెటీరియల్ పంపించాలని సూచించారు. పరీక్షరోజున స్ట్రాంగ్ రూం నుండి మెటీరియల్ పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరే విధంగా రూట్ మ్యాప్, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో వాతావరణం అనుకూలంగా ఉండదని, దానిని బట్టి ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన వాహనాలు సమకూర్చు కోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పాలుపంచుకొనే శాఖలన్నిటిని సమన్వయం చేసుకొని పరీక్షల నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణపై ఇతర శాఖలతో సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలక్టరు ఎం. వేణు గోపాలరెడ్డి, జి.వి.ఎం .సి . కమీషనరు జి. సృజన, ఐ.టి.డి.ఎ. పొజెక్టు అధికారి వెంకటేశ్వర్లు, నర్సీపట్నం సబ్ కలక్టరు ఎన్.మౌర్య, జిల్లా రెవిన్యూ అధికారి ప్రసాద్, జిల్లా పరిషత్ సిఈవో నాగార్జునసాగర్ జిల్లా పంచాయతీ అధికారి, ఆంధ్రా యూనివర్శిటీ, ఇంటర్మీడియెట్ బోర్డు అధికారు లు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధికి గ్రహణంలా తయారైన బాబు దుష్టచేష్టలు

- అమరావతి పేరుతో పెట్టుబడిదారుల ఉద్యమం నడిపిస్తున్న బాబు
- ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్యేలు బాబు మాయ నుండి బయట పడండి
- వైకాపా విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న దుష్టచేష్టలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గ్రహణంలా తయారయ్యాయని విశాఖ నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రోత్సహించ కుండా పక్క రాష్ట్రంలో ఉండి నీచ రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు నాయుడుప విశాఖలో వంశీకృష్ణ శ్రీనివాస్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

సీఎం జగన్ ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తుంటే చూసి ఓర్వలేని చంద్రబాబు రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడని దుయ్యబట్టారు.తన మంది,మార్బలం తో భూములు కొనిపించి దానికి అమరావతి అనిపేరుపెట్టి రాజధానిగా ప్రకటించి ఆ పెట్టుబడిదారులు కాపాడడానికి పెట్టుబడిదారుల ఉద్యమం నడిపిస్తున్న చంద్రబాబు తానొక డిక్టేటర్ లా భావించుకొని తాను చెప్పిందే జరగాలన్నట్లు కొన్ని శక్తులను ఉపయోగించుకొని వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.

చంద్రబాబుకు ఇటువంటి కుట్రరాజకీయాలు పన్నడం,తిన్నింటి వాసాలు లెక్కెట్టడంలోనూ పేరుపొందిన ఘనుడని చెబుతూ, గతంలో టీడీపీకి అధికారాన్ని అందించడంలో కంచుకోటగా నిలబెట్టిన ఉత్తరాంధ్రా ప్రజల ఆకాంక్షలు మరచి, వారిని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడని ఆ విషయం ఉత్తరాంధ్రా టీడీపీ MLA కూడా గమనించి ఆ మాయనుండి బయటపడి మన ప్రాంత అభివృద్ధికోసం కలసిరావాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర మూడుజిల్లాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం మరియు అధికార వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నం ను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటించినందుకు రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తుంటే చంద్రబాబు మాత్రం తన సొంతప్రయోజనాల కోసం ఉత్తరాంధ్ర ప్రజల పొట్టకొడుతున్నారన్నారు. రాజధాని

వస్తే ప్రజల ఉద్యోగ ఉపాధి అవకాశాలు బాగా పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు బాగా పెరుగుతాయన్నారు. ఇప్పటికే రాజధాని విషయంలో దొంగనాటకాలాడుతున్న టీడీపీని చీదరించుకుంటున్న ప్రజలు చంద్రబాబు, అతని కొడుకు లోకేష్ చేస్తున్న దుష్టరాజకీయాలను అసహ్యంచుకుంటున్నారన్నారు.

# డాక్టర్ పురుషోత్తంకు వైద్యుల నివాళి




విశాఖపట్నం : కరోనాతో పోరాడుతూ అమరులైన డాక్టర్ బి.పురుషోత్తం (56) నకు ఆంధ్ర వైద్య కళాశాల, కింగ్ జార్జి ఆసుపత్రి వైద్యులు ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ పురుషోత్తం నైపుణ్యం కలిగిన వారని, నిబద్ధతతో పనిచేసే వారని, వృత్తినే దైవంగా భావించి వైద్యవృత్తిలో నిరంతరం శ్రమించే వారిని వక్తలు కొనియాడారు. 22 సంవత్సరములు అకుంఠిత దీక్షతో వైద్య కళాశాల, కెజిహెచ్ లో వైద్య సేవలు అందించారన్నారు. వైద్య కళాశాల ఆచార్యులుగా చిరస్మరణీయమైన సేవలు అందించాలని, సహచర వైద్యులు, వైద్య విద్యార్థుల ఆదరాభిమానాలను చూరగొన్నారని ప్రశంసించారు. ప్రతిభావంతుడు, ఉత్తమ గురువు, ప్రజ్ఞ వంతుడైన వైద్యుడు అయిన పురుషోత్తమం హటాత్ మరణం వైద్య కుటుంబానికి తీరని లోటని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి సుధాకర్ నేతృత్వంలో వైద్య కళాశాల కేజీహెచ్ ఆసుపత్రి వైద్యులు కొవ్వొతులను వెలిగించి నివాళులు అర్పించారు.

# డాక్టర్ పురుషోత్తం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : గురువారం నగరంలోని దస్పల్లా హిల్స్ లో డాక్టర్ పురుషోత్తం కుటుంబ సభ్యులను పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు , ఏఎంసి ప్రిన్సిపాల్, కేజీహెచ్ superendent డాక్టర్ సుధాకర్ పరామర్శించారు. డాక్టర్ పురుషోత్తం కరోనాతో మృతి చెందిన విషయం తెలిసిందే. డాక్టర్ పురుషోత్తం మృతి చాలా బాధాకరమని, ఆయన సమాజానికి ఎంతో సేవచేశారన్నారు. కరోనా వారియర్ గా సేవలందిస్తూ మృతి చెందడం అందరినీ కలచివేసిందన్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కోవిఢ్ సమయంలో వైద్యులు దేవుళ్ళుతో సమానమని, కరోనా సేవలు అందిస్తున్న వైద్యులకు ఎంత సహాయం చేసిన తక్కువే నన్నారు. డాక్టర్ పురుషోత్తం కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షలు సహాయం అందించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని మంత్రి తెలిపారు. కోవిడ్ సేవలు అందిస్తున్న వైద్యులకు పూర్తి స్థాయిలో భద్రత భరోసా ఇవ్వాలని సీఎం ఆదేశించారని ఆ మేరకు పురుషోత్తం కుటుంబానికి రూ.50 లక్షల సహాయాన్ని కూడా



అందిస్తారని మంత్రి వెల్లడించారు.

# దేశంలో 33 లక్షలు దాటిన కరోనా బాధితులు

న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి పంజా విసిరింది. కరోనా కేసులు నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా రికార్డు స్థాయిలో 75 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసులు 33 లక్షల మార్కును దాటాయి. దేశంలో గత 24 గంటల్లో 75,760 మంది కొత్తగా కరోనా బారినపడ్డారు. ఒకేరోజు ఇంత భారీ సంఖ్యలో పాజిటివ్ కేసులు రావడం ఇదేమొదటిసారి. దీంతో దేశంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 33,10,235కు చేరింది.

అదేవిధంగా యాక్టివ్ కేసులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటివరకు నమోదైన పాటివ్ కేసుల్లో 7,25,991 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 25,23,772 మంది బాధితులు కోలుకుని ఇంటికి చేరుకున్నారు.

# వైజాగ్‌పై ఎల్లో మీడియా అక్కసు

### అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



తాడేపల్లి : పరిపాలన వికేంద్రీకరణ, సీఆర్‌డీఏ రద్దు చట్టాలపై సుప్రీంకోర్టు తీర్పును చంద్రబాబు ఎల్లో మీడియా వక్రీకరించి రాస్తోందని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. త్వరగా కేసు పూర్తి చేయాలన్న సుప్రీం వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పత్రిక విలువలను ఎల్లో మీడియా కాలరాస్తూ ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వార్తలు రాయడాన్ని ఆయన ఖండించారు. మూడు రాజధానుల పక్రియ ప్రారంభించినప్పటి నుంచి ఏదో ఒక రూపంలో అడ్డుకోవాలని ఎల్లో మీడియా చూస్తోందని, ప్రజలు ఆకాంక్షకు అనుగుణంగా సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటే కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. ఎల్లో మీడియా ఫోర్త్ ఎస్టేట్ కిందకు రాదు ఎల్లో ఎస్టేట్ కింద వస్తుందని, ఇప్పటికైనా చంద్రబాబు భజన మానుకోవాలని హితవు పలికారు. వైజాగ్‌లో పరిపాలన రాజధాని, కర్నూల్‌లో న్యాయ రాజధాని ఏర్పాటు చేస్తే చంద్రబాబుకు వచ్చిన నష్టం ఏంటని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రం కోసం వైఎస్ జగన్ ఆలోచన చేస్తే చంద్రబాబు అమరావతిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 14 నెలల కాలంలో సంక్షేమం కోసం 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మినహా దేశంలో మరొకరు లేరని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ ప్రమాదం జరిగిన విశాఖపట్నంకు ముడి పెడుతుండటం ఏంటని అమర్‌నాథ్ సూటిగా ప్రశ్నించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com